నాధనా దానన్
పెరిగే పంటలకు
మరియు ఆరోగ్యవంతమైన విగుళ్ళకు
సారవంతమైన ఎరువు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 104

విజయవాడ, సోమవారం 14-7-1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణ స్త్రీల ఆరోగ్యానికి
బాలప్రాశ బిడ్డల టానిక్కు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రై.) లిమిటెడ్
100, జి.ఎన్.రోడ్, మదరాసు 17

రాష్ట్రపతి పదవికి శ్రీ సంజీవరెడ్డితో పోటీకి శ్రీ వి. వి. గిరి నిర్ణయం

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ రెడ్డిని నిర్ణయించినట్లు అధికార ప్రకటన

ప్రధాని వ్యక్తిగతంగా వ్యతిరేకి కాదని శ్రీ నిజలింగప్ప వెల్లడి: నిర్ణయం మరో పద్ధతిలో జరిగితే బాగుండేదని శ్రీమతి గాంధి భావం

బెంగుళూరు, జూలై 13

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని నిర్ణయించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ప్రకటించారు.

అయితే రాష్ట్రపతి పదవికి తాను పోటీ చేయదలచినట్లు ప్రస్తుతం తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తున్న శ్రీ వి. వి. గిరి నేడు ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డిని రాష్ట్రపతిపదవికి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పార్లమెంటరీబోర్డు నిర్ణయించినట్లు శ్రీ నిజలింగప్ప అధికారికంగా ఈ మధ్యాహ్నం ప్రకటించిన్నొద్దికేసేపట్లో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తాను ఈ పదవికి పోటీ చేయదలచినట్లు ప్రకటించారు.

శ్రీ వి.వి. గిరి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తారు.

రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకొనడం ఇక్కడ రాజకీయ వర్గాలకి చాలా ఆశ్చర్యం కలిగించింది.

పార్లమెంటరీ బోర్డుఉద్దేశ్యాలను నేను గౌరవించడంలేదు. కాని వారు నిర్ణయం చేసిన తీరుమాత్రం,దేశానికి గాని పార్టీకిగానిన్యాయం కలిగించలేదనే భావం అని శ్రీగిరి అన్నారు.

ఇటీవల సంఘటనలు తనకు చాలా బాధ కలిగించాయని ఈ సంఘటనలవల్ల ఈ ఉన్నతమైన పదవికి, హుందాతనము, నైతిక అధికారము లేకుండా పోతున్నాని శ్రీ గిరి పెచ్చరించారు.

దేశం అంతటికి ఉన్నతమైన, కీలకమైన ఈ రాష్ట్రపతి పదవి, జాతి ఐక్యతకు చిహ్నంగా ఉండాలని రాజ్యాంగ నిర్దేశాలు రూపొందించి ఆ విధంగా ఈ పదవిని రూపొందించారు. కనుక ఈ పదవిని, పార్టీ ప్రయోజనాలకు అతీతంగా ఉంచాలి. దీనిని నియమించాలి. వర్గ రాజకీయాల కారణంగా జాతీయైక్యత, ప్రజాస్వామ్యం ఈ దేశంలో దెబ్బతినిపోయేట్లు చేయకూడదు. కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సరైన మార్గాన్ని నిర్దేశించడంలో విఫలమైందని మాత్రమే నేను చెప్పగలను. అని శ్రీ గిరి అన్నారు.

ఈ జాతీయ జీవితంలో నేను ఇంతవరకు నిర్వహించిన అనేక పదవులను, సేవచేయడానికి లభించిన అవకాశాలుగానే నేను పరిగణించాను. ఏ సందర్భంలోనైనా నేను పదవిలో కొనసాగడం, నా అంతరాత్మ ఆదేశానికి విరుద్ధమని తోచినప్పుడు, ఆ పదవిని త్యజించడానికి నేను వెనుకాడలేదు.

నా అంతరాత్మ ఆదేశం, జాతిపట్ల నా నిష్కర్ష ధర్మం— వీటిని అన్నింటికన్నా మిన్నగా భావించాను. రాష్ట్రపతిపదవికిజరిగే ఎన్నికలో పోటీ చేయాలని నేను నిర్ణయించుకొనడానికి కారణం ఇదే. ఎటువంటి పరిణామాలు సంభవించినప్పటికీ లెక్క చేయక అన్యాయాన్ని నైతిక బలంతో ప్రతిఘటించిన వారే నిజమైన సత్యాగ్రహి అని గాంధిజీ బోధించారు. ఈ విశ్వాసంతోనే నేను రాష్ట్రపతి ఎన్నికకు పోటీ చేయ నిర్ణయించుకున్నాను అని శ్రీ గిరి వివరించారు.

ఈ వయసులో దేశంలో తెల్లాత్యన్నతమైన పదవీ భారాన్ని నిర్వహించగలనా అన్న సందేహం అక్కరలేదని నేను తెంచేల్లక్రితమే దశ సంవత్సరాల పాటు కొనసాగే ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికైనాను. బ్యుగు వయస్సు సంగతి ప్రస్తావనకు రావడం విచిత్రంగా ఉన్నది అని శ్రీ గిరి అన్నారు. గిరి వయస్సు 74 సంవత్సరాలు. అధ్యక్షుని శక్తి, ఇతరులు చాలా ఆలోచించగా ఉన్నా ఇప్పుడు కూడా ఆలోచించగానే ఉన్నాను అని ఆయన పోటీ ఇచ్చారు.

రాజ్యాంగ శాసనం ప్రకారం, రాష్ట్రపతి అయిన వ్యక్తికి రాజ్యాంగాన్ని న్యాయశాస్త్రాన్ని కాపాడుకొంటూ పరిరక్షించడం విధ్యుక్త ధర్మంగా పేర్కొనబడింది. రాజ్యాంగాన్ని ఈ. వి. తప్పకుండా కాపాడుతూనే ఇప్పటి మార్పులిగా నా శక్తి మేరకు కృషి చేస్తాను. అని శ్రీ గిరి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డిని పార్టీ అభ్యర్థిగా నిర్ణయించాలని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిన్న నిర్ణయించింది. అయితే, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌ను అభ్యర్థిగా నిర్ణయించాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రతిపాదన పోటింగ్‌లో వీగిపోయింది.

శ్రీ సంజీవరెడ్డికి నాలుగు వోట్లు, శ్రీ జగ్జీవన్‌రామ్‌కు 2 వోట్లు వచ్చాయి. శ్రీ నిజలింగప్ప, శ్రీ జగ్జీవన్‌రామ్ వోటింగ్‌లో పాల్గొనలేదు.

ప్రధానమంత్రి ఇందిరాగాంధి శ్రీ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించినందున ఆమెతో చర్చలు జరపాలని శ్రీ నిజలింగప్ప వాంఛించినందున బోర్డు నిర్ణయం ప్రకటించడంలో 24 గంటలు ఆలస్యమయింది. ఈ ప్రకటన చేయడానికి ముందు శ్రీ నిజలింగప్ప శ్రీమతి గాంధితో సంప్రదించినట్లు తెలుస్తున్నది.

ప్రధానమంత్రి అభిమతానికి వ్యతిరేకంగా పార్లమెంటరీ బోర్డు అభ్యర్థిని నిర్ణయించడం ఇది రెండవసారి. 1957లో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను మళ్లీ రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా నిర్ణయించడానికి జవహర్‌లాల్ నెహ్రూ వ్యతిరేకించారు కాని పార్లమెంటరీ బోర్డు ఆయన అభిమతానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నది.

నిజలింగప్ప ప్రకటన

కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని నిలబెట్టాలని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించిందని శ్రీ నిజలింగప్ప ప్రకటిం

(మిగతా 6 వ పేజీలో)



మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌ను అభ్యర్థిగా నిర్ణయించాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రతిపాదన పోటింగ్‌లో వీగిపోయింది.

వ్యాఖ్యకు ముఖ్యమంత్రి నిరాకరణ

రాష్ట్రపతి పదవికి జరుగబోయే పోటీని గురించి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దృష్టికి పత్రికా ప్రతినిధులు తీసుకొనిరాగా దానిపై వ్యాఖ్యానించడానికి ఆయననిరాకరించారు.

పోటీ చేయడానికి గల కారణాలు: గిరి వివరణ

న్యూఢిల్లీ, జూలై 13: తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి జారీ చేసిన ప్రకటన పాఠం: భారత రాష్ట్రపతి పదవికి అభ్యర్థిని నిర్ణయిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ప్రకటన చేసింది.

నా అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా నిర్ణయించిన వారి పట్ల నాకు గౌరవభావాలు వున్నప్పటికీ వారి నిర్ణయంలో నేను విభేదించటం లేదు. వారి ఉద్దేశ్యాలను ప్రశ్నించటం నాకు యుక్తం కాదు. అయితే వారు దేశానికి, వారి పార్టీకి న్యాయం చేకూర్చలేదని మాత్రం చెప్పగలను.

భారతదేశంలో అత్యున్నతమైన యీ పదవి పార్టీ రాజకీయాలకు అతీతంగావుండాలి. దేశంలో మెజారిటీ పార్టీ తన భవిష్యత్తుని నిర్ణయించే సమయం కలిగివున్నప్పటికీ, అన్ని వర్గాల వారి విశ్వాసాన్ని చూరగొనే వారిని నిర్ణయించటానికి ప్రజాస్వామ్యంలో జాగ్రత్త వహించాలి. ఉన్నతమైన రాష్ట్రపతి పదవి గౌరవాన్ని తగ్గించటానికి అవకాశం ఇచ్చేటట్లు ప్రవర్తించటం నాకు విచారం కలిగింది.

రాజ్యాధినేత అయిన రాష్ట్రపతి దేశ సమైక్యతకు చిహ్నంగా వుండాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. అందువలన రాష్ట్రపతి పార్టీలకు అతీతంగా వుండేటట్లు సహజ ప్రవర్తనలు ఉండాలి. దేశసమైక్యం దేశ భద్రత పార్టీ రాజకీయాల పరిధి మధ్యం అయిపోయేటట్లు చేయరాదు. పార్టీలకు అతీతంగా వ్యవహరించవలసిన యీ క్లిష్ట సమయంలో దేశానికి సుస్థిరమైన నాయకత్వం అందజేయటంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు విఫలమైనదని చెప్పక తప్పదు.

అది తాత్కాలికంగా వున్న నా రాజకీయ జీవితంలో ఎప్పుడు నేను ఆధిపత్యం కొరకు ప్రాకులాడలేదు. దేశ సేవకు నేలువుపుల నిలవమని భావించాలే నేను సరిపోయిన సందర్భాలలో రాజీనామా చేసాను. నా అంతరాత్మ ప్రబోధంగా వున్నదని భావించి మరొక్కసారి ఏ పదవినైనా నిర్వర్తించటానికి నేను వెనుకాడలేదు.

నా అంతరాత్మను, దేశంపట్ల నా బాధ్యతను నేను అన్నింటికంటే ఉన్నతంగా పరిగణించాలని గనుకనే యిప్పుడు రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలని నేను నిర్ణయించాను.

రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీలో వుండాలని కేంద్ర మంత్రులకు ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 13: రాజధానిలో ఉండటానికి వీలుగా కేంద్రమంత్రులందరూ దేశంలోను, విదేశాలలోను జరుపవలసిన పర్యటనలను రద్దు చేసుకొనవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు వారిని కోరారు.

భారత్- యు.ఎ.ఆర్—యుగోస్లావియా త్రైపాక్షిక సమావేశానికి నేటి రాత్రి బయలుదేరవలసి వున్న మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు.

ఆరోగ్యరీత్యా బయలుదేరవలసి వున్న మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కెన్యాకు వెళ్లవలసి ఉన్నప్పటికీ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తన ప్రయాణాలను రద్దు చేసుకున్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశాలు పరిసమాప్తం

బెంగుళూరు, జూలై 13: నాలుగు రోజుల పాటు ఇక్కడ జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశం నేటి మధ్యాహ్నం 2—10 గంటలకు సమాప్తమయినది.

ఆంధ్ర తుఫాను సహాయనిధి ఏర్పాటుకు ఎ.ఐ.సి.సి. నిర్ణయం

—నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, జూలై 13: అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆంధ్ర తుఫాను బాధితుల సహాయం కొరకు ఒక నిధిని ప్రారంభిస్తున్నట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ నిధికి ఉదారంగా విరాళాలు ఇచ్చి, ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలలో తుఫాను సిద్ధత్వంలో నష్టపోయిన జనానికి సహాయం చేయవలసిందని దాతలకు రోజా పాటు కొనసాగిన అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశాన్ని ముగిస్తూ కాంగ్రెసు కార్యకర్తలందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

"కమ్యూనిస్టులు— అతివాదులైనా, మితవాదులైనా, మనవారైనా— ప్రజాస్వామ్యానికి [illegible]"

బ్యాంకులపై సామాజిక అదుపు విఫలమైతే జాతీయీకరణ

ఆర్థికవిధానతీర్మానంపై ఎ.ఐ.సి.సి. చర్చకు సమాధానమిస్తూ మొరార్జీ ప్రకటన

బెంగుళూరు, జూలై 13:

బ్యాంకులపై సామాజిక అదుపు విఫలమైతే, దాని తర్వాత దశ అయిన జాతీయీకరణ చేయడంలో ప్రభుత్వాన్ని ఎవరూ ఆపలేరని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ఉపన్యసిస్తూ, అఖిల భారత కాంగ్రెసుసంఘం నేడు ఆర్థిక విధానంపై కార్యవర్గం రూపొందించిన తీర్మానాన్ని ఆమోదించింది.

కాంగ్రెసు కార్యవర్గానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమర్పించిన ఖర్చులో సూచించిన ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఆర్థిక శక్తి కేంద్రీకరణ నిరోధానికి లక్ష్యంగ జరిగిన కార్యక్రమాలను సత్వరం అమలుపర్చవలసిందని, తీర్మాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

తీర్మానంపై మొత్తం 10 గంటల సేపు చర్చ జరిగింది. తీర్మానానికి ప్రతిపాదించబడిన 50 సవరణలు, ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ చర్చకు సమాధానమిచ్చిన అనంతరం ఉపసంహరించుకోబడ్డాయి.

దేశ ఆర్థికవ్యవస్థ మెరుగుదల, వ్యత్యాసాల తొలగింపు, సాంఘిక న్యాయసాధనలకు మార్గదర్శకమైన ఏ ప్రతులను నిర్దేశిస్తూ ప్రధాని సమర్పించిన పత్రాన్ని ఆమోదిస్తూ రూపొందించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆయన తమకు, తీర్మానాన్ని బలపర్చిన శ్రీ వై. బి. చవాన్‌కు మధ్య విభేదాలున్నవని పేర్కొన్న కొందరు సభ్యుల ప్రసంగాల పట్ల అభ్యంతరం తెలిపారు.

విరోధ తీసుకురాగలమని కొందరు భావిస్తున్నారని, కాని అవి అసాధ్యమని ఉపప్రధాని అన్నారు. ఒకమనిషి మాట్లాడే భాషకు, మరొక మనిషి మాట్లాడే భాషకు తేడా ఉంటుందని, అందువల్ల కూడ వ్యక్తీకరణలో భేదం ఉండవచ్చునని, కాని భావాలలో భేదం ఉండజాలదని ఆయన చెప్పారు. ఉభయుల ప్రసంగాల ఆశయం ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు.

కొన్ని విషయాలలో విభేదాలుంటే ఉండవచ్చునని ఆయన అంగీకరించారు. కాని బహిరంగాలు లేకుండా, ఒండొరుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడానికని పనిచేయవచ్చునన్నారు. కాంగ్రెసువాదులు చేసితీరవలసినదేనన్నారు.

దేశ లక్ష్యాలకు బ్యాంకులు సేవ అన్న విషయాన్ని విపులీకరిస్తూ, వ్యవసాయం, లఘు పరిశ్రమలు, నైపుణ్యం ఉండి డబ్బులేని ఉద్యోగార్థులకు ఇతోధికంగా డబ్బు ఇవ్వాలని ఆయన చెప్పారు. సామాజిక అదుపు లక్ష్యం అదే నన్నారు. అధికాధిక కృషి జరుగుతుందని, అది కొనసాగుతుందని ఆయన తెలిపారు. గత ఆరుమాసాలలో ప్రత్యేకించి వారికన్నా ఎక్కువ ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు గుత్తదారులే వారి ఆధిపత్యం బ్యాంకులపై లేదని ఆయన తెలిపారు.

ఇప్పుడు బ్యాంకులపై డైరెక్టర్ల బోర్డులు వారి అధ్యక్షులకి ఆధిపత్యం ఉన్నదని, వారికి అత్యధిక సంఖ్యలు పరిపాలకులు, సామాజిక సంస్థలు, లఘు పరిశ్రమలు, ఆర్థిక కవిత్వాలు సాంఘిక కార్యకర్తల ప్రతినిధులని శ్రీ దేశాయ్ చెప్పారు. ఈ ప్రతినిధులు సంఖ్యలు సరిపోలే వారిని చెందవచ్చునన్నారు.

రాజకీయవాదులుగానీ, డబ్బుగల వర్గాలుగాని బ్యాంకులపై తమ పలుకుబడి చూపకుండా జాగ్రత్త పైకొనడం జరుగుతుందా అయిన చెప్పారు. పరిశ్రమకేత్రదేశాక. రాజకీయ నేతలు బ్యాంకులను తమదోరణ ప్రభావితం చేయ వీలున్నదని అయిన పేర్కొన్నారు.

బ్యాంకుల జాతీయీకరణకు అనుకూలంగా నిజాయితీలోకూడిన అభిప్రాయాలు ఉండవచ్చునని, కాని జాతీయీకరణను కోరేవారు ప్రత్యర్థుల నిజాయితీనికూడా అంగీకరించాలని ఆయన చెప్పారు. ఒక్కొక్కప్పుడు సమస్యలవల్ల అవకాశాల ఉత్పన్నమవుతాయని అవకాశాలు వ్యక్తులను చర్చలోకి తీసుకుస్తాయని ఆయన పేర్కొన్నారు.

అవకాశానికి లోబడి మాట్లాడకపోవడాన్ని తాము మహాత్మునివద్ద నేర్చుకున్నామని శ్రీ దేశాయ్ చెప్పారు. కాంగ్రెసును నానాటికి

(మిగతా 6 వ పేజీలో)

8 మంది తెలంగాణా మంత్రుల రాజీనామాలు నేడే ఆమోదం

ముఖ్యమంత్రి ప్రకటన: 19 వ తేదీలోగా కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూలై 13: రేపటినుంచి పదవీ విరమణ చేయడానికి రాజీనామా చేసిన ఎనిమిది మంది తెలంగాణా మంత్రులకు అనుమతి ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ ఇక్కడ ప్రకటించారు.

బెంగుళూరులో అఖిలభారత కాంగ్రెసు సమావేశాలకు హాజరై ఇవాళ సాయంత్రం సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజధానికి తిరిగి వచ్చారు. ఆయన వెంట మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కూడా వచ్చారు.

ఆనందనిలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, రాజీనామాలు చేసిన మంత్రులు నిర్వహిస్తూ వచ్చిన వ్యవహారాల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా జరుగుతాయని అన్నారు. ఈ రెండు పని కాలంలోనే జరుగుతాయా అని ప్రశ్నించగా, అటువంటి అవసరం లేదని ఆయన అన్నారు.

తెలంగాణా మంత్రులు శ్రీ డి. వి. గురుమూర్తి, శ్రీ వి. బి. రాజు, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ అరిగె రామస్వామి, శ్రీ కేలంగిద్దా రెడ్డి, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ జె. వి. నారాయణరెడ్డి, శ్రీ ఇబ్రహీం అలీ అజ్వారీ ఇటీవల తమ పదవులకు రాజీనామా చేసిన విషయం విదితమవుతుంది.

ప్రస్తుత తెలంగాణా మంత్రులు ఇటీవల పదవులకు, కొత్త మంత్రుల నియామకానికి మధ్య గడువు ఏర్పడినంత తక్కువగా ఉండాలని ముఖ్యమంత్రి తెలియ చేశారు.

ముఖ్యమంత్రి ఈ నేడు సాయంత్రాలు మంత్రులు శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ కేలంగిద్దా రెడ్డి, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ వెన్నగట్ల సత్యనారాయణ గార్లతో కొంత సేపు సమాలోచనలు చేశారు.

కొత్త మంత్రుల ప్రమాణం స్వీకారం ఈ నెల 16వ తేదీనగాని, 19వ తేదీనగాని జరుగవచ్చునని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రస్తుత సూచనల ప్రకారం 19వ తేదీన

(మిగతా 2 వ పేజీలో)

సంజీవరెడ్డి అభ్యర్థిత్వం

బోర్డు నిర్ణయం తీరు: ప్రధాని వ్యథ

తనవిధానాలు ఎదిరించినవారికి గిట్టలేదని ప్రకటన శ్రీమతి గాంధి చే మొదట గిరి పేరు సూచన

బెంగుళూరు, జూలై 13

బ్రతి రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి పేరును కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించిన పద్ధతి తీరు వ్యథ కలిగించిందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రకటించారు.

రాజభవన్‌లో జరిగిన క్రిక్కిరిసిన పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూ, కొన్ని విధానాలపై తన భావాలు అవతలివారికి గిట్టనందువల్లనే పార్లమెంటరీ బోర్డులో తన పైకి వ్యతిరేకత వచ్చినదన్నారు. ఆర్థిక, సాంఘిక, విదేశ వ్యవహారాలపై నా అభిప్రాయాలు తప్పకుండా వారికి గిట్టలేదని నేను భావిస్తున్నాను" అని ఆమె అన్నారు.

సీనియర్‌నాయకులతో తాను సంప్రతింపులు జరిపినతర్వాత కూడా బోర్డులో వోట్లుగు జరిగిన తీరు, దోరణి తనకు విభ్రాంతిని కలిగించినదని ఆమె చెప్పారు.

ఆర్థిక విధానాలమూలంగానే శ్రీమొరార్జీ దేశాయ్, శ్రీ వై. బి. చవాన్ మిమ్మల్ని వ్యతిరేకించారా అని అడుగగా "నేను వివరించదలచుకోలేదు. ఒకరికి అలాంటి దావాలు వున్నప్పుడు, తప్పకుండా దాడి జరుగుతుంది. అందుకనే నా తండ్రిగారిని నిరంతరాయంగా దాడి (సమర్థ) జరిగేదని నేను ఆమోదిస్తున్నాను" అని ఆమె బదులు చెప్పారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ సంజీవరెడ్డిని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు గంటక్రితం కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన ప్రకటనపై విలేకరులు ప్రధానిని పలు ప్రశ్నలు వేశారు.

ప్రధాని అరగంట సేపు పత్రికా విలేకరులతో సంభాషించారు.

విలేకరులువేసిన వివిధ ప్రశ్నలు వాటికి శ్రీమతి గాంధి యిచ్చిన సమాధానాలు యీ కింది విధంగా వున్నాయి.

ప్రశ్న: శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వంతో మీరు రాజీ పడుతున్నారా?

జవాబు: శ్రీ సంజీవరెడ్డికి నేను వ్యతిరేకిని

(మిగతా 4 వ పేజీలో)

అధికారయుతం తెలిసిన తర్వాతనే నిర్ణయం సంజీవరెడ్డ ప్రకటన

హైదరాబాద్, జూలై 13: రాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి తన అభ్యర్థిత్వం విషయమై కాంగ్రెస్ అధ్యక్షుని దగ్గరనుంచి ఇంతవరకు అధికారయుతమైన సమాచారం రాలేదు అందలేదనిలోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు తెలిపారు. శ్రీ సంజీవరెడ్డి ప్రస్తుతం తన స్వస్థలమైన అనంతపురంలో వున్నారు.

యు. ఎన్. ఐ. విలేకరి శ్రీ రెడ్డితో ఫోనులో మాట్లాడగా అధికారయుతమైన సమాచారం అందిన తర్వాత నే తాను ఒక నిర్ణయానికి రాగలనని శ్రీ రెడ్డి చెప్పారు.

లోక్‌సభ సభాపతి పదవికి రాజీనామాచేయవలసి వుంటుందా అని అడుగగా అన్ని విషయాలు పై కలిసే తాము నిర్ణయం తీసుకోగలనని ఆయన సమాధానమిచ్చారు.

శ్రీ రెడ్డి అంటే ప్రధానమంత్రికి విముఖ వ్యతిరేక భావంలేదని శ్రీ నిజలింగప్ప బెంగుళూరులో చెప్పిన విషయాన్ని శ్రీ సంజీవరెడ్డి దృష్టికి తేగా మంచిదిలు అని ఆయన వ్యాఖ్యానించారు.

గిరి నిర్ణయం వ్యాఖ్యకు మొరార్జి తిరస్కృతి

ఆంధ్రపత్రిక ప్రతినిధి,

హైదరాబాదు, జూలై 13:— రాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చేసుకొన్న నిర్ణయంపైన వ్యాఖ్యానించడానికి ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ నిరాకరించారు.

తమ నిర్ణయాన్ని శ్రీ గిరి ప్రకటించారని, దానిపైన మీరు చెప్పేదేమయినా ఉన్నదా అని పత్రికా ప్రతినిధులు సోంపేట విమానాశ్రయంలో శ్రీ మొరార్జీని అడిగినప్పుడు 'దానిని గురించి నాకు తెలియదు' అని ఆయన జవాబు చెప్పారు.

అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశంలో పాల్గొని, బెంగుళూరు నుంచి ఢిల్లీ వెడుతూ ఉపప్రధాని ఈ వేళ సాయంత్రం సోంపేట విమానాశ్రయంలో కొంత సేపు ఆగారు.

శ్రీ గిరి నిర్ణయంవల్ల ఇప్పుడు ఒక కొత్త పరిస్థితి ఏర్పడిందిగదా అని ఒక విలేకరి ప్రశ్నించగా 'పరిస్థితిని తట్టుకోవలసి ఉంటుంది' అని శ్రీ మొరార్జీ అన్నారు.

పోటీని నివారించడానికి ప్రయత్నించవచ్చు

(మిగతా 2 వ పేజీలో

లిట్‌క్విజ్ నెం. 51 కి సొల్యూషన్

Adventure Vision Restless Change Creative
Dedication Destiny Unity Example Health
Humour Morality Imagination Justice
Possession Poor Reveal Work

LitQuiz NO. 52
Rs. 65000
FIRST PRIZE Rs. 26000
SECOND PRIZE Rs. 10,000
THIRD PRIZE Rs. 5,000
4th & 5th PRIZES: Rs. 4,000
MiNi B FIRST PRIZE Rs. 10,000
RUNNERS-UP (UPTO 5 ERRORS) Rs. 5,000
MiNi A ALL-CORRECT Rs. 4,000
SUBSCRIBERS PRIZE Rs. 1,000

అమ్మకము లేక ఇజారాకు

స్నేహితులు సమీపముగా మద్రాసు మధ్యలో గల అరు అంతస్తుల భవనము అమ్మకము లేక ఇజారాకు యివ్వబడును వివరాలకు:
P. S. Bashyam, 103, Poonamallee High Road, Madras-10.

పాలసీ పోయినది

క్వాలిటీ ఇన్సురెన్సు కార్పొరేషన్ అఫ్ ఇండియా (1956 జీవిత బీమా కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపితము) మద్రాసు డివిజనల్ ఆఫీసు ఎ. పాలసీ. టి. యూనిట్.

శ్రీ. ఎ. రామిరెడ్డి, ఆయ్యవారిపాళెం వారి జీవితబీమాపత్ర ఎల్.ఐ.సి.ఆఫ్ ఇండియా వారిచే జారీచేసిన 11229863 నెంబరు పాలిసీ పోయినదనినోటీసును వచ్చినందున, యీ ప్రకటన. లేదీలగాయతు ఒకవైపులోగా మా కెట్టి ఆర్డ్ నణజరానిపో పరిశుద్ధరులిలవ వెల్లింపబడును.
జె. మత్తన్, సీనియర్ డివిజనల్ మేనేజరు, మద్రాస్, 13-7-69.

ఏజంట్లు కావలెను

స్టేట్ ట్రేడర్ క్రెడిటింగ్ కంపెని, 6 చొక్కా పేట్ సుబ్రహ్మణ్యస్వామి కోయిల్ వీధి, చూల్టై, మద్రాస్-7 వారి తరపున, కడప, రాజంపేట, ఎర్రగుంటు కోదూరు టౌనులందు క్రెడిట్ క్రెడిటింగ్ ఏజెంట్లుగా పనిచేయుటకు సమర్థులగువారినుండి దరఖాస్తులుకోరబడుచున్నవి పోస్ట్ నెంబరు: 33144.

నిరుద్యోగులకు అవకాశములు

నెలకు రు. 600 మీదగాని లేక ఆకర్షణీయమైన కమిషన్ పైనగాని ఆర్డ్ శిల్కు చీరలు, టెరిలిన్ చీరలు, షర్టులు & పాంట్‌గుడ్డలు, స్కిన్ టెక్స్‌టైల్ ప్రత్యేకరకాలకు ఆర్డర్లు సంపాదించుటకు ఇండియా అంతటా విజయవాడలో, మా ఉచిత నమూనా కావలెను, కూర్చి విడువగల శాంపిల్సుకు వ్రాయండి.
ARVIND AGENCY (4)
P. Box 1408, Delhi.

ఉచితం! ఉచితం!

తెల్లమచ్చలకు

మా ప్రఖ్యాతి వహించిన 'SWETARI' ప్రత్యేక అవుషధము తెల్లమచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడ రోజుల వాడినంతనే మచ్చల తెలుపుతనం, కొన్ని రోజులలో నమూలంగా నాశనము చేయగల శక్తి కలిగియున్నది. ఉచితంగా ఒక పాకెట్‌మందు యివ్వబడును. వకలును మాకు మోనపోకండి
Krishna Chandra Vaidya
(A.V., P. O. Katrisarai) (Gaya)

సినిమా థియేటర్ అమ్మకము

విజయలక్ష్మీటాకీసు, మచిలీపట్నం
1956 కంపెనీ చట్టము విషయములోనూ మరియు
మచిలీపట్నంలో లిక్విడేషనులోనున్న విజయలక్ష్మీటాకీస్ (ట్రైడేలు) లిమిటెడ్ అనబడే కంపెనీ యొక్క స్థిరచరాస్తులను అమ్మకమునకుగాను లిక్విడేటరుకు ఈ క్రింది వారిని ఏజంట్లుగా 9—2—1968 గల తమ ఆర్డరులో నియమించినారు. ఎట్టి లావాదేవీలు లేని సదరాస్తిని ఒకే యూనిట్‌గా బహిరంగవేలములో రు. 4 లక్షల రూపాయలకు అప్‌సెట్ వెలలో 10 ఆగస్టు 1969 లేదీన ఆదివారం ఉదయం 10 గంటలనుండి మ. 4 గంటవరకు మచిలీపట్నంలో సదరుటాకీసు ఆవరణలో ఏజంట్లచే విక్రయింపబడును. హైకోర్టు ఆమోదించిన వివరించిన అమ్మకపు షరతులు, నిబంధనలను మరియు కంపెనీ ఆస్తుల యొక్క షెడ్యూలును ఈ క్రింది సంతకము కార్లనుంచి పొందవచ్చును. సదరాస్తులను 9 ఆగస్టు 1969న ఉ. 11 గం. మొదలు సా. 4 గం. వరకు సదరు కంపెనీ ఆవరణలో కనిపించునవచ్చును.
(సం) ఒ. వి. రెడ్డి,
బి.ఎ., ఎల్.ఎల్.బి. (లండన్) బార్—ఎట్—లా
సం ఐ ఎ నాయుడు, న్యాయవాది,
లిక్విడేటరు వారు:—
H. No 540/5 Road No 4.
Banjara Hills Hyderabad—4
Phone: 33319

తెల్లమచ్చలకు—ఉచితం!

"కృష్ణహార్" తెల్లమచ్చలను తప్పకుండా పోగొట్టును. అదేకులు ప్రకంపిస్తున్నారు ఉచిత ప్యాకెట్‌కు నేడే వ్రాయండి 3 రోజులలోనే గుణం కనపడగలదు.
Kiran Pharmacy
P. O. Lalbigha (Gaya)

WANTED

నెలకి రూ. 125 నుండి 300 ల వరకు వేతనాలతో రేడియో మెకానిక్సు, టెలిగ్రాఫ్ ఇంజనీర్లు, వైర్‌లెస్ ఆపరేటర్లు, టెలిఫోన్ ఆపరేటర్లుగా ఉద్యోగములు సంపాదించుటకై—ప్రాస్పెక్టస్ 50 పైసలు.
I.T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు.
ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ యూనిట్ కోల్లాపాకలో, టీచరు, ఏలేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా పేర ఇచ్చిన పాలిసీ నెం. 1480567 రుపాయలదనితెలియవచ్చింది. కావున యీ తేదినుండి వెంటనే అలా లేపు అభ్యంతరము రానిచో దూస్లీ శేషుపాలిసీ ఇవ్వబడును. (సం) యం.రామారావు, డివిజనల్ మేనేజరు. మచిలీపట్టణం తేది 12-7-69.

మరణం

వి. మా కుమార్తె కొండపావులూరు సౌజన్యవకాశావు తేది. 5—7—1969 మధ్యాహ్నము ఉదయం గం. 7—40 లకు కన్నుమూసి మమ్ములను, తమ్ములను, వ్యాముగ్గురు పిల్లలను దుఃఖసాగరమున ముంచివేసి అనితెలియుపర్యటకుపోయినదు. పెద్దకర్మ 19—7—69 తేదీ రాజమండ్రి మడివర్ల గ్రామములో స్వగృహమందు జరుగును.
కొండిపర్తి పులూరు వెంకయ్య
సూరిమల్లుగారు
జననం : 27—1—1941
మరణం : 5—7—1969
పార్థివులు : చౌరి ట్రాత్ ఎంపోరియం, ఏలూరు.

ప్రధానసిద్ధాంతాలపై రాజీ అసంభవం

ఎ.ఐ.సి.సి. సభలో ప్రధాని ప్రకటన: కాంగ్రెస్ సోషలిజాన్ని అనుసరించాలని విజ్ఞప్తి

బెంగుళూరు, జూలై 13:

"కాంగ్రెసుపార్టీ తన స్థిరమైన లక్ష్యాన్ని సాధించడంకోసం కలిసిమెలిసి పనిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ ఎ.ఐ.సి.సి. సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. "పెక్కు సందర్భాలలో మనం రాజీ పడవలసివుంది. పలుసార్లు యిలా రాజీపడ్డాము. అయితేమౌలిక సూత్రాల విషయంలో మాత్రం రాజీకి ఎట్టి ఆస్కారం లేదు" అని ఆమె ప్రకటించారు.

కాంగ్రెసుపార్టీ తానొక సోషలిస్టుపార్టీ అనే అభిప్రాయాన్నివాని, తన శక్తినంతటినీ ఉపయోగించి సాంఘికపరమైన లక్ష్యాలను సాధించబోతున్నదనే భావాన్నిగాని ప్రజలకు కల్గించలేకపోయినదని ఆమె పేర్కొన్నారు.

ఆర్థిక తీర్మానాన్ని ఎ.ఐ.సి.సి. ఏకగ్రీవంగా ఆమోదించిన అనంతరం శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూ మన కాంగ్రెస్‌పార్టీని నిజమైన సోషలిస్టుపార్టీగా మార్చలేకపోయినట్లయితే, మన పార్టీ ఎంతో కాలంపాటు మనుగడ సాగించలేదని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్లు వెచ్చరించారు.

రాజీకి ఆస్కారం లేని మచ్చుకి సిద్ధాంతాలు కొన్ని ఉన్నాయని, అవి ఏమంటే, సామ్యవాద విధానానికి కట్టుబడడం ఆ విధానంలో గాడమైన సంబంధం ఏర్పడి ఉండడం, లౌకిక విధానానికి కట్టుబడి ఉండడం, ఆ విధానంలో విడదీయరాని సంబంధాన్ని కలిగి ఉండడం అని ఆమె వివరించారు.

ఆర్థిక తీర్మానంపైన, తన వక్తృత్వంపైన చర్చ జరిగిన తర్వాత తాను నిష్కర్షగా మాట్లాడుతున్నానన్నారు.

"నా ఆరోగ్యం బావుండలేదు. కార్యవర్గం సమావేశంలో పాల్గొనేందుకు బెంగుళూరు రావడం వడకపోవచ్చుననుకున్నాను. ఇతరులు సూచించిన అంశాలను, కార్యవర్గం చర్చకు ప్రాతిపదిక కాగలవని నేను భావించిన అంశాలను ఆదరబాదరా గంటన్నర కాలంలో రాగితంపిద పెట్టాను. ఏమైతేనేమి అదంతా అయిపోయినందుకు నాకు సంతోషంగా ఉన్నది" అని ఆమె అన్నారు.

పార్టీ పరిశీలనలో కొంత కాలంగా ఉన్న అంశాలను గురించే తన వక్తృతంలో ప్రస్తావించడం జరిగిందని ఆమె చెప్పారు. "తిరిగి వాటిని మరోమారు ప్రస్తావించవలసిన అవసరం ఎందుకు కలిగింది?" అని తనను తానే ప్రశ్నించుకున్నారు.

"ఆ అవసరం ఇది: మన హృదయాలను మనం తరచి చూసుకుందాము. మన సొంత నగరాన్ని, సొంతరాష్ట్రాన్ని చూద్దాము ఏమి కృషి జరిగింది, ఏమేమి సాధించడం జరిగింది మనకందరికీ తెలుసు. కాని ప్రజల మనస్సుపై పడిన ముద్ర ఎటువంటిది? ఒక రాజకీయపక్షంగా మనం ఆ అభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయగలమా?"

"మనం చాలా కాలంగా సోషలిజం గురించి చాలా వాచాలత్వం ప్రదర్శిస్తున్నాము. ఏ ఒక్కరి యొక్క చిత్తశుద్ధిని శంకించకుండా నేను ఒకటి అడుగుతున్నాను. మనది సామ్యవాద సంస్థ అని ప్రజలు అనుకొంటున్నారా? మనం సామ్యవాద మార్గంలో ముందుకు సాగిపోతున్నామని ప్రజలు భావిస్తున్నారా?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు.

కాంగ్రెస్‌పార్టీ అదినుంచీకూడా ప్రజా వాస్తవమైన, మచ్చుకి సమస్యలతో తాదాత్మ్యం చెందినదని ఆమె అన్నారు. వాటి నుంచి పార్టీ దూరం కాలేదని అయినా మనం ఒకసారి (మనం సాధించిన విజయాలను తీసి పారవేయకుండా గతంలోకి తొంగి చూసినట్లయితే వ్యత్యాసాలు తీవ్రమైనట్లు తెలుసుకోగలమని ఆమె చెప్పారు. కొంతవరకు అవి అనివార్యం అయినప్పటికీ, కొంతమేరకయినా వాటిని నివారించి ఉండి ఉండవచ్చునని ఆమె అన్నారు.

కాంగ్రెసులోని ప్రతి ఒక్కరూ సమావంలో ఆట్టడుగున ఉన్న వర్గాలకు ఎల్లప్పుడు సహాయం, సానుభూతులను అందజేస్తూనే ఉంటారని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటనతో శ్రీమతి ఇందిరాగాంధి ఏకీభవించలేదు.

"కాంగ్రెసుపార్టికి సోషలిజంలో విశ్వాసం ఉండవచ్చు. కాని సోషలిజాన్ని బాహాటంగా గాని, అంతరంగికంగాగాని ఖండించేవారు మనలో లేరా? మనం బింధ విధానానికి కట్టుబడి ఉన్నాం. ఆ విధానాన్ని తెగవాడేవారు మనలో లేరా? అదే విధంగా అస్పృశ్యతను నిర్మూలించాలన్న మన లక్ష్యసాధనకుపూర్తిగా, హృదయపూర్వకంగా తోడ్పడనివారు మనలో కొందరు ఉన్నారు. మన కార్యక్రమాన్ని, ప్రజల విషయంలోనైనా నిజమైనదిగా చేయడానికి మనం ఏమి కృషి జరిపాము? అని ఆమె ప్రశ్నించారు.

పార్టీని దాని సిద్ధాంతాలకు పునరంకితం చేయవలసిన అవసరం ఎ.ఐ.సి.సి.కి ఎంతో ఉన్నదని శ్రీమతి గాంధి అభిప్రాయపడ్డారు. బీదరికాన్ని నిర్మూలించగలమని పెట్టుకుడి దారీ విధానం, ఇటు కమ్యూనిజం వాదిస్తున్నప్పటికీ, వాటిని కాంగ్రెస్ అమోదించలేదని, ఎందుచేతనంటే ఆ రెండువర్గాలు అమలులో ఉన్న దేశాలలో ఏ పద్ధతికూడా సక్రమంగా పని చేయలేదని ఆమె అన్నారు.

తాను కమ్యూనిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఎ. ఐ. సి. సి. ప్రతినిధి ఒకరు నిన్న ఆరోపించారని ఈ ఆరోపణను తాను అర్థం చేసుకోలేక పోతున్నానని, ఎందుచేతనంటే, వ్యక్తిస్వాతంత్ర్యం పట్ల తనలాగానేనమ్మికత ఉన్న ఏవ్యక్తి కూడా కమ్యూనిజాన్ని ప్రోత్సహించలేరని ఆమె చెప్పారు.

ఒక రాజకీయపక్షంగా కమ్యూనిస్టులతో తనకు ఎలాంటి వివాదం లేదని, వారి పద్ధతులే తనకు సరిపడవని, దురదృష్ట వశాత్తు భారత దేశంలో ఈ పద్ధతులను అనుసరించే పార్టీలు కమ్యూనిస్టు పార్టీ కాకుండా మరికొన్ని ఉన్నాయని ఆమె అన్నారు.

పార్టీ లౌకిక విధానానికి కట్టుబడి ఉన్నప్పటికీ, మతతత్వాన్ని నిరోధించలేక పోయినదని, రానురాను, అల్ప సంఖ్యాక వర్గాల విశ్వాసాన్ని కోల్పోతున్నదని ఆమె చెప్పారు. యువజనులు గాని, మేధావులుగాని పార్టీ పట్ల విశ్వాసంలో లేరని, దేశంలోపిదో ఒక వర్గం పూర్తి విశ్వాసాన్ని కూడా పార్టీ చూరగొనలేదని ఆమెఅన్నారు.

కాంగ్రెసు పార్టీ సోషలిస్టుపార్టీ, స్థిర లక్ష్యాలను అది సాధించలేకోతోంది అనే అభిప్రాయాలను ప్రజలలోకలుగజేయలేక పోవడమే ఇందుకు కారణమన్నారు.

ప్రయివేట్ రంగం పరిశ్రమపై దాడిని గర్హించారు. ఈ పరిశ్రమలుపనిచేసే రీతులను పరిశీలించాలన్న కోర్కెలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, బహుశా ప్రభుత్వం పరిశీలన జరపగలదని ఆమె అన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలం పట్ల ఆమె తన అచిత్వాసాని ప్రకటించారు. బ్రహ్మాండమైన పరిమాణంలో ఉన్న దొంగ సభ్యత్వాల జాబితా ఒదిలించుకోలేని పార్టీకి, బకాయిలాను చెల్లించని సభ్యులు కోకొల్లలుగా ఉన్న పార్టీ ఎంత బలంగా ఉంటుంది అని ప్రశ్నించారు.

రాగా కాంగ్రెసు వాదులకు ఎన్నికలు తప్పనింకో విషయం పట్టకేదని, ప్రస్తుతి వైపరీత్యాలు జరిగినప్పుడు వాగుముంచుకుపోవ్వి ప్రజలను ఆదుకోవమ్మనని, యిలాంటి వైపరీత్యాలు సంభవించినప్పుడు దగ్గరలో ఎన్నికలుపుంటే పని చేయడం లేకపోతే మన వెందుకులే అని ఊరుకోవడం జరుగుతోందని ఆమె విమర్శించారు.

మనం మన పార్టీని గురించే మాట్లాడడం ప్రారంభించిన నాడే పార్టీ దుర్బలం కావడం ప్రారంభ మవుతుందని ఆమె హెచ్చరించారు.

కమ్యూనిస్టు పార్టీలను నిషేధించినంత మాత్రాన, ఆ పార్టీలు దేశంలో సృష్టించిన సమస్యలు పరిష్కారం కావని ఆమె అన్నారు.

ప్రజా ఆందోళన సమయంలో కాంగ్రెస్ వాదులు ప్రజల సమస్యలు పోయి వారికి తప్పనిసరి తెలియ జేయడానికి బదులు, ఆందోళనలో తలదూర్చి ప్రభుత్వం సాగిపడడం క్లిష్టం కావిస్తున్నారన్నారు.

భూసంస్కరణలు, ఉపాధికల్పన సమస్యలను కాదన్నారు.

శాంతి పునరుద్ధరణ ప్రధానలక్ష్యంగా కృషి

రాజధానిలో ప్రముఖుల సమాలోచన

తెలంగాణా నాయకుల మధ్య పరస్పర చర్చల ద్వారా పరిష్కారానికి యత్నించాలని తీర్మానం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జూలై 13: తెలంగాణా ప్రతిష్టంభన పరిష్కారానికి వి. బి. రాజు తలపెట్టిన పద్ధతిలో పరిష్కారాన్ని అన్వేషించడానికి ఇవాళ ఇక్కడ మరో ప్రయత్నం ప్రారంభమైంది.

ఇవాళ పార్లమెంటు సభ్యుడు శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ సాంఘిక, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను సమావేశపరచి తెలంగాణా సమస్యకు పరిష్కారాన్ని గురించి చర్చించారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు వి. బి. రాజు కమ్యూనిస్టుమంత్రి మందులుల నరసింగరావు మాజీమంత్రి సయ్యద్‌అలీ అక్బర్, హబిబుర్‌రహ్మాన్, లక్ష్మీనారాయణ చంగన్‌లాల్ జ. సం. పండిట్ నరేంద్రజీ, యువర్‌ఖాన్‌లాల్, అలీద్‌అలీఖాన్ (రియాసత్) కె. ఆర్.సుబ్బారావు కక్కుస్ (జనరల్) టి. నాగేశ్వరరావు డైలీ న్యూస్ సయ్యద్ అలీ ఉద్దీన్ రహిమా ఇడుక్కన్ యాదిం, ఎం. ఆర్. శ్యాంరావు, సుబ్బారాయుడు అప్పకేట్ సయ్యద్ మహ్మద్‌అహ్మద్, డా. అబ్దుల్ భాదర్‌తాహర్, మక్దూంమొహియుద్దీన్, డా. రాజబహదూర్‌గౌడ్, కె. ఎల్. మహేంద్ర, డా. రావాడ సత్యనారాయణ, సి. హెచ్. రాజేశ్వరరావు కమ్యూ ప్రభృతి ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ మైత్రీకృషివాదులు, పెర్పాటువాదులూ, రక్షణవాదులూ— మొదలైన వారు ఉన్నారు.

మామూలు పరిస్థితులు ఏర్పడటానికి విద్యార్థులు మళ్లీ చదువులు కొనసాగించడానికి జనసామాన్యం, తమ ఆస్తి ప్రాణాలకు భయం లేదన్న భరోసాతో భద్రంగా జీవించగలగ దానికి తీసుకోవలసిన చర్యలేమిటి అన్న విషయం పై చర్చలు నడిచాయి. మూడు గంటల సేపు చర్చలు జరిగిన అనంతరం శ్రీయుతులు ఎం. నరసింగరావు, అక్బర్‌అలీఖాన్‌లు కన్వీనర్లుగా వ్యవహరిస్తూ, వారు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని నాయకులను— ఎం. ఎల్. ఎ. లు సహా— ఉత్తరాలు వ్రాయాలని తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడానికి ఇలాంటి చర్చలద్వారా పరస్పరం అభిప్రాయాలు తెలుసుకోడంమంచిదని, ఆ ఉత్తరాలలో కోరాలని అంగీకరించడం జరిగింది.

ఈ సమావేశంలో మీర్ అక్బరాలీ చర్చను, ప్రారంభిస్తూ, ప్రస్తుత పరిస్థితిని గురించి తీవ్రంగా ఆలోచించి, తెలంగాణా ప్రాంతంలో మామూలు పరిస్థితి ఏర్పడేట్లు చేయడానికి అనువైన మార్గాలను సాధనలను అన్వేషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు పరిస్థితిని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నట్లే కన్పిస్తున్నది. ఇప్పటి ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి, ఏదో చేయాలనే ప్రతి ఒక్కరూ తహతహ లాడుతున్నారు. కొన్నాళ్ల క్రితం, నేను ఎం. నరసింగరావు, వి. బి. రాజు కలిసి ఆ సమస్యను చర్చించాము. సమైక్యవాదులు లేదా వేర్పాటు వాదులు లేదా రక్షణలు కోరేవారు, ఎవరైనా తాము పెట్టుకొన్న సిద్ధాంత ప్రకారం, తమ లక్ష్యం కోసం పని చేయవచ్చు, అయితే ప్రజా జీవితంతో మాత్రం ప్రమేయం పెట్టుకోరాదు అని నొక్కాలంగా ఒక అభిప్రాయానికి వచ్చాము. ఆర్థిక, రాజకీయ జీవితాన్ని మామూలుస్థాయికి తీసుకొనిరావడం ఎలా, ఆంధ్ర తెలంగాణాలలో ఏ ప్రాంతానికి చెందిన వారైనా ప్రశాంతంగా జీవించ గలిగేట్లు చేయడం ఎలా అన్న సమస్య గురించే ఇప్పుడు ఆలోచించాలి, అదే ఇప్పుడు ప్రధాన లక్ష్యం. ఈ ఒక్క లక్ష్యం తప్ప ఇప్పుడు మరేదీ మా దృష్టిలో లేదు.' అని అక్బర్ అలీ అన్నారు.

హబిబ్‌ఖాన్‌షేరవాని మాట్లాడుతూ క్రమశిక్షణ లేకపోవడం, విద్య అబ్బకపోవడం— ఇవి తక్షణ సమస్యలు, వీటిని పరిష్కరించడానికి ప్రయత్నించాలి. విద్యార్థులు చదువులు తిరిగి ప్రారంభించకపోతే, ఇది ఒక్క ఆంధ్ర తెలంగాణాకు మాత్రమే గాదు, మొత్తం దేశానికే నష్టం అన్నారు.

శ్రీ చంగన్‌లాల్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఏర్పడిన ఈ పరిస్థితి కారణంగా చదువులు పోయాయి, వ్యాపారం పోయింది, ఆస్తికి నష్టం వాటిల్లింది. కనుక పరిస్థితులు మామూలు స్థాయికి వచ్చేట్లు చేయటమే ఇప్పుడు ప్రథమ కర్తవ్యం. ప్రత్యేక తెలంగాణా, లేక సమైక్య ఆంధ్రప్రదేశ్ అన్న సమస్యను తరువాత చూచుకోవచ్చు అని విజ్ఞప్తి చేశారు.

దౌర్జన్యకాండకు ఎవరు బాధ్యులైనా గర్హనీయమే

తెలంగాణా పరిస్థితిపై మొరార్జీ ప్రకటన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద, జూలై 13:—ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దౌర్జన్యకాండకు బాధ్యులు కాంగ్రెసు వాదులుగానీ, మరెవరైగానీ, అది గర్హనీయమని భారత్ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

బేగంపేట విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ దేశాయ్ పై విధంగా అన్నారు:—

డా. జి. ఎస్. మేలోటే వంటి కాంగ్రెస్ వాది ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించడం సవ్యమని మీరు భావిస్తున్నారా అని ఒక విలేఖరి ప్రశ్నించినప్పుడు, శ్రీ మొరార్జీ అందుగురించి తమకు తెలియదన్నారు.

కాంగ్రెసువాది అయినవారు సత్యాగ్రహం చేయవచ్చును అని ఆయన అనగా, సత్యాగ్రహం దౌర్జన్యాలకు దారి తీసినప్పుడు ఏమి చేయాలని మరొక విలేఖరి ప్రశ్నించారు.

దౌర్జన్యం సహించదగిందికాదని ఉపప్రధాని చెప్పారు.

కాంగ్రెసు వాదులే దౌర్జన్యానికి దారుతీసినప్పుడు అటువంటి వారిని పార్టీ నుంచి బయటికి పంపవద్దా అని అడుగగా, కాంగ్రెసు వాదులుగానీ మరెవరుగానీ దౌర్జన్యంచేయకూడదని శ్రీ మొరార్జీ అన్నారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించిన వారు పోలీసులు పట్టుకొంటే, వారు పట్టుకొంటున్నారని ఫిర్యాదు చేయకూడదని కూడా ఆయన చెప్పారు.

—o:o—

సత్తూరు ఎన్నికలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి విజయం

మధురై, జూలై 13: రామనాథపురం జిల్లాలోని సత్తూరు నియోజక వర్గం నుంచి తమిళనాడు శాసన సభకు జరిగిన ఎన్నికలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ శ్రీనివాస నాయకర్ ఎన్నికయినట్లు ప్రకటించారు.

డి. ఎం. కె. బలపరిచిన శ్రీ నాయకర్‌కు 42299 వోట్లు రాగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సాంగ్లికి 22788 వోట్లు వచ్చాయి. మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి ధరవతకు కోల్పోయాడు.

గిరి నిర్ణయంపై నాయకుల వ్యాఖ్యలు

(1 వ పేజీ తరువాయి)

గవా అన్న మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, పోటీ చేయదలచుకొన్న వారి పేర్లని ఉపసంహరించుకోమని చెప్పడం నామతం కాదు. ఈ ఎన్నిక గూర్చి మాత్రమే నేను అనడంలేదు. ఏ ఎన్నిక గురించి అయినాసరే ఇది నా అభిప్రాయం. ఇంతకూ నేను ఒక అభ్యర్థిని కాదుగదా? అని శ్రీ మొరార్జీ అన్నారు.

ఈ విషయంలో కాంగ్రెసు వారిగా మీ సలహా ఏమిటని కూడా విలేఖరులు ఉపప్రధానిని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసే నిర్ణయాలకు వ్యతిరేకంగా వారి అయిన వారు ఎవరూ పోటీ చేయకూడదు అని ఆయన అన్నారు.

నిజలింగప్ప విభ్రాంతి

బెంగుళూరు, జూలై 13: కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డికి పోటీగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలని తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి ప్రకటించిన నిర్ణయం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడుఇక్కడ విభ్రాంతిని వ్యక్తం చేశారు.

శ్రీ గిరిని ఏ కాంగ్రెస్‌వాది కూడా బలపర్చడం లేదనిఆయన అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిపై పోటీ చేయాలని శ్రీ వి. వి. గిరివంటి సృష్ట కాంగ్రెస్‌వేత్త నిర్ణయించుకోవడం విస్మయం కల్గిస్తోందని ఇది మన్ము భ్రమ కాకుండా పుట్టదని ఆయన చెప్పారు.

ఇప్పటివరకు శ్రీ గిరి కాంగ్రెస్ అభ్యర్థి కారు. ఏ కాంగ్రెస్‌వాదీ ఆయనను బలపరచరు అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

గిరికి రంగా అభినందన

హైదరాబాద్, జూలై 13: స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడిక్కడ యు. ఎస్. ఐ. విలేఖరితో మాట్లాడుతూ వ్యక్తిగతంగా చెప్పాలంటే శ్రీ వి. వి. గిరిని అభినందించదలచి వున్నానన్నారు. ఎందుచేత నంటే శ్రీ గిరి పార్టీ పట్ల, భక్తి విశ్వాసాలు గల సాలగూడులోనుంచి బయటపడి, జాతీయ అభ్యర్థిగా ప్రజల ముందు నిలబడినారని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో అన్ని రాజకీయ పక్షాల నాయకులలో చర్చలు సాగించేటందుకు తాను చేసిన విజ్ఞప్తి ఫలితంగా ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడిందని రంగా అన్నారు. ఇప్పుడు ఎన్నిక అనివార్యమైనదనీ, ఇందులో ఎవరు పోటీ చేయాలనే విషయం పై ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు.

చంద్రమండలానికి సోవియట్ లూనా 15 ప్రయోగం

మాస్కో, జూలై 13: సోవియట్ యూనియన్ నేడు మానవరహితమైన అంతరిక్షనౌకకొకటిచంద్రమండలంపైకి ప్రయోగించిందని మాస్కో రేడియో ప్రకటించింది.

ఈ నౌక పేరు లూనా—15 అని, "చంద్రమండల సమీప ప్రాంతాన్ని మరికొంత పరిశోధించడమే" దాని లక్ష్యమని మాస్కో రేడియో వివరించింది.

చంద్రమండలంలో మొట్టమొదటిసారిగా మానవులను దింపే లక్ష్యంతో అమెరికా ఇక మూడు రోజులలో అపోలో—11 ను ప్రయోగిస్తుండగనే రష్యా ఈ నౌకను పంపింది.

మాస్కో కాలమానాన్ని అనుసరించి ఉదయం 5—55 గంటలకు (భారత కాలమానాన్ని అనుసరించి ఉదయం 8—45 గంటలకు) ఈ నౌక భూమి చుట్టూ తిరుగుతున్న ఒక కృత్రిమ ఉపగ్రహం కక్ష్యనుంచి ప్రయోగించబడినట్లు మాస్కో రేడియో వివరించింది.

నేటి మధ్యాహ్నం 2—30 గంటలకు లూనా—15 భూమినుంచి 65 వేల కిలోమీటర్లు(సుమారు 41 వేల మైళ్లు) దూరం ప్రయాణం చేసింది.

చరిత్రాత్మకమైనయాత్రకై అపోలో—11 వ్యోమగాములను బుధవారంనాడు కేప్‌కెనెడి నుంచి అమెరికా పంపే వేళకు లూనా—15 చంద్రమండలాన్ని సమీపిస్తుంది.

నౌకలోని ఆటోమేటిక్ స్టేషన్ ఎలా పని చేసేదీ తెలుసుకునేందుకు, చంద్రమండలాన్ని దాని సమీప ప్రాంతాన్ని పరికించాలని పరిశోధించేందుకు లూనా—15ను ప్రయోగించడం జరిగిందని ఆ తరువాత అధికారవార్తా సంస్థ టాస్ చేసిన ప్రకటన తెల్పుతోంది.

అంతరిక్ష నౌక నిర్మిత మార్గానికి అతి చేరువగా ప్రయాణిస్తున్నదనీ, భూమితో దాని కమ్యూనికేషన్ సదుపాయాలు బాగా ఉన్నాయనీ, నౌకలోనియంత్రాలన్నిమామూలుగానే పనిచేస్తున్నాయనీ కూడా అది వివరించింది.

గత సంవత్సరం నవంబరు మాసంలో సోవియట్ యూనియన్ పంపిన మానవ రహితమైన జోండ్—6 చంద్రమండలానికి ప్రదక్షిణంచేసి భూమికి తిరిగి వచ్చింది.

అంతకు రెండు మాసాలకు పూర్వం జోండ్—5 చంద్రమండలానికి దగ్గరగా వెళ్లి భూమికి తిరిగివచ్చింది. ఆ నౌకలో తాబేళ్లను, ఈగలను, కొన్ని పురుగులను పంపారు.

చైనా-రష్యా చర్చల భగ్నం

పెకింగ్‌దే బాధ్యతఅని సోవియట్ విమర్శ

మాస్కో, జూలై 13:

సోవియట్ రష్యా - చైనాలమధ్య దూరప్రాచ్య సరిహద్దు నదులలో నౌకాయానంపై దీర్ఘకాలంగా వున్న వివాదాల పరిష్కారానికి ఉద్దేశించి ఉభయ దేశాలమధ్య జరుగుతున్న చర్చలను చైనా విచ్ఛిన్నం చేసినదని సోవియట్ యూనియన్ విమర్శించింది.

చర్చలను విచ్ఛిన్నం చేసే దుష్టత్వంతో జూలై 8 వ తేదీనఅమూర్‌నదిలో సోవియట్ దీవిపై చైనా సాయుధ దాడి జరిపిందని కూడా రష్యా పేర్కొన్నది.

చైనా ప్రతినిధివర్గం నాయకుడునిన్న చర్చలు కొనసాగించడానికి వ్యతిరేకించారని, సమావేశం జరవలసిందిగా సోవియట్ ప్రతినిధివర్గం చేసిన విజ్ఞప్తిని నిష్ఠురంగా త్రోసిపుచ్చారని సోవియట్ వార్తా సంస్థ టాస్ తెలిపింది.

ఆ విధంగా చర్చలు భగ్నం కావడానికిపూర్తి బాధ్యతను చైనా ప్రతినిధివర్గం వహించిందని తెలియజేసింది.

చైనా ప్రతినిధి చేసిన ఈ చర్య సోవియట్ యూనియన్, చైనా సరిహద్దులో చైనావారు జరుపుతున్న కవ్వింపు చర్యలలో భాగంగా చైనా సాగించిన కొత్త విద్రోహ చర్యఅని టాస్ పేర్కొన్నది.

అమూర్ లోయలోని సరిహద్దు నదులలో నౌకాయానం విషయంపై చైనా—రష్యా సంయుక్త సంఘం జూన్ 18 వ తేదీన ఖబరోవ్

మంత్రి తారకేశ్వరీ సిన్హాపై చంద్రశేఖర్ విమర్శలు

తారకేశ్వరీ సిన్హా ఖండన: బ్యాంకుల జాతీయకరణకు పెక్కుమంది సమర్థన

బెంగుళూరు, జులై 13

నిన్న ఎ. ఐ. సి. సి సమావేశంలో ఆర్థిక విధాన తీర్మానంపై జరిగిన సందర్భంలో 'యంగ్ టర్క్' నాయకుడు శ్రీ చంద్రశేఖర్‌కు, శ్రీమతి తారకేశ్వరీసిన్హాకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన ఆర్థిక తీర్మానాన్ని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించారు.

శ్రీ మొరార్జీదేశాయ్ ఇంచుమించు అభివృద్ధినిరోధకులు అని శ్రీ చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యాన. శ్రీమతి తారకేశ్వరీసిన్హా సహితంగా ఖండించారు

దేశంలో ఆర్థికవ్యత్యాసాలు కలవనడంలో సందేహం లేదని, కాని వాటికర్తలంలో పేదికనడానికి ఏ సభ్యుడూ ప్రయత్నించరాదని ఆమె అన్నారు

శ్రీచంద్రశేఖర్ మాట్లాడుతూ, బ్యాంకుల జాతీయకరణను శ్రీ చవాన్ బలపరచగా, శ్రీ మొరార్జీ ప్రస్తుత పరిస్థితి కొనసాగాలని అంటున్నారని, గుత్తపెట్టుబడిదారి శక్తులకి సుధస్థితి కొనసాగేటట్లు చేయడానికి బట్టిగా ప్రయత్నించగలరని సోషలిస్టులకు అయిన హెచ్చరించారు.

బ్యాంకులను జాతీయం చేయాలన్న ప్రతిపాదనను బలపరిచిన వారిలో సీనియర్ సభ్యులు శ్రీ వి. వి. గిరి, శ్రీ విభూతి మిశ్రా వున్నారు.

శ్రీ బాబూభాయ్ చినాయ్, మరికొందరు సభ్యులు ఈ ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించారు.

ఆర్థిక తీర్మానంపై శ్రీమతి ఇందిరా గాంధీ నేటి ఉదయం సమావేశంలో ప్రసంగిస్తారు.

నిన్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో బ్యాంకులను జాతీయం చేయాలని కోరినవారే అధికంగా వున్నారు.

బ్యాంకులను జాతీయం చేయాలా లేక సామాజిక అదుపునకు గట్టిచర్యలు తీసుకోవాలా అనే విషయాలు ప్రధానివర్గంలో స్పష్టంగా లేనందువల్ల ఆర్థిక తీర్మానానికి ఇప్పుడే ఎవరూ సవరణలు పంపరాదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప రూలింగు ఇచ్చారు.

అధికార మద్దతుతో తీర్మానం వచ్చినప్పుడే సవరణలు తీసుకుంటామని ఆయన అన్నారు.

ప్రధాని వర్గంలోని ప్రతిపాదనలు గందరగోళంగా వున్నవని, శ్రీ కె. టి. కోసలరామ్ కమిటీనాడు అన్నారు. ఆర్థిక తీర్మానం అస్పష్టంగా వున్నదని, ఇలాంటి తీర్మానం ఇంతకుముందెప్పుడూ ఎ. ఐ. సి. సి.కి రాలేదని ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎ. పి. జైన్ విమర్శించారు.

అధికార మద్దతుతో తీర్మానానికి 50కి పైగా సవరణలు వచ్చాయి. వీటిపై నేడు ప్రధాని ప్రసంగం అనంతరం వోటింగు జరుగుతుంది.

నిన్న సభలో శ్రీ ఎన్. పి. వంగల్వరాయ నాయుడు ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ, ఆర్థిక విధానంపై పార్టీ లోగడ ఇలాంటి తీర్మానాలనే ఆమోదించి వుండగా, ఇప్పుడీ కొత్త తీర్మానం ఎందుకు తెచ్చారో తనకు అర్థం కావడం లేదని అన్నారు.

ఒక మంత్రివర్గం పార్టీ నిర్ణయించిన సిద్ధాంతాలను అవలంబించకపోతే అది రాజీనామాచేసి, కొత్తవారికి అవకాశమివ్వాలని ఉపప్రధాని దయాదారులవద్ద పన్నుల వసూళ్ళను అంతర్రాష్ట్రాలవరకు నిలిపివేయాలని ఆయన కోరారు.

యంగ్‌టర్క్స్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, శ్రీ చవాన్ శ్రీ మొరార్జీ ప్రసంగాలను పరిశీలిస్తే పార్టీ నాయకత్వం ఆలోచనలో అన్నీ కలత వున్నట్లు స్పష్టమవుతున్నదని, ప్రస్తుత పరిస్థితిలో వీరిద్దరూ చేయలేమన్న దోరణిలో ఉప ప్రధాని మాట్లాడారని, కాగా దేశంలో అధ్వాన్నమవుతున్న ఆర్థిక పరిస్థితి మెరుగుపరచేందుకు ప్రధాని పథకం తోడ్పడగలదని శ్రీ చవాన్ చెప్పారని పేర్కొన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ శ్రీ ఎ. కె. గోపాలన్‌లు చేసిన ప్రకటనపై మొన్న ఎ.ఐ. సి. సిలో తీవ్రమైన విమర్శలు చేయబడినవని, కాని సాంఘిక పరివర్తనాన్ని పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అసాధ్యమన్న విషయాన్ని మన ఆర్థిక తీర్మానమే పరోక్షంగా బలపరుస్తున్నదని, కాబట్టి ఈ తీర్మానం నంబూద్రిపాద్ ప్రకటనను కూడా బలపరచినట్టే కాగలదని శ్రీ చంద్రశేఖర్ వివరించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మరింతగా మెరుగుపరచి అభివృద్ధి చేయాలని తాను భావిస్తున్నానన్నారు.

యథాతథవాదులకు, మార్పు కోరుతున్న సోషలిస్టు శక్తులకుమధ్య పోరాటాన్ని పార్టీలోను వెలుపల కూడా కొనసాగించాలని శ్రీ చంద్రశేఖర్ చెప్పినప్పుడు సభికులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

బ్యాంకులపై సామాజిక అదుపు ఒక పెద్ద ఫార్ములా తయారైనదని, దీన్ని బట్టబయలు చేయడానికే ప్రధానమంత్రి వర్గం వెలువడిందని ఆయన అన్నారు.

శ్రీమతి తారకేశ్వరీసిన్హా బీహారు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మొరార్జీని వ్యక్తిగతంగా విమర్శించడాన్ని ఖండించారు.

శ్రీ డి. ఎమ్. సిద్దయ్య మైసూరు మాట్లాడుతూ, నాయకత్వం తాను చెప్పింది చేయకపోయినట్లయితే వచ్చేసార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ తుడుచుపెట్టుకుపోతుందని, సోషలిజం మినహా మనదేశానికి మార్గాంతరం లేదన్న విషయం తేలిపోయిందని చెప్పారు.

శ్రీ సిద్దయ్య వేదికపై కూర్చున్న అగ్రనాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"అయ్యా! అధిష్టాన వర్గం పట్టుబట్టి వున్నమీకు ఇదే నా విజ్ఞప్తి, సోషలిజం పట్ల విశ్వాసంలేనివారు మీలోపుంటే పార్టీనుంచి వైదొలగి స్వతంత్ర పార్టీలో చేరడంమంచిది."

ఈ మాటలు వినబడగానే ఎ. ఐ. సి. సి. సభలో ఒక్కసారిగా పెద్దపెట్టున హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

---:o:---

భారత సైనికులపై చైనా సేనల కాల్పులు

లెపులేక్ వద్ద సంఘటన

పోర్ట్‌బ్లెయిర్ యు. పి జులై 13: భారత ప్రాంతంలోని లెపులేక్‌వద్ద భారతీయ సైనికులపై చైనా సైనికులు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది.

ఈ విషయంపై యీ రాత్రివరకు అధికారపూర్వకమైన ధృవీకరణ లభించలేదు. ఈ కాల్పులవల్ల ఎవరైనా మరణించినదీ లేనిదీ కూడా తెలియలేదు.

లెపులేక్ కనుమను దాటివచ్చి, చైనాసైనికులు అకస్మాత్తుగా కాల్పులు జరిపారనీ అప్పుడు భారత సైనికులు మామూలుగా గస్తీతిరుగుతున్నారనీ ఇక్కడికి అందిన వైర్లెస్ సమాచారంలో పేర్కొన్నారు.

సరిహద్దు మధ్యప్రాంతంలో యిటీవల చైనా సైనికుల కేంద్రీకరణ, భారత, నేపాలీ సరిహద్దు పొడవునా వారి కార్యకలాపాలు అధికమయ్యాయి.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రవాదం

త్రివిధసరావు ఖండన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జులై 13 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్రవాదాన్ని తాము సమర్థించినట్లుగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను నల్లగొండ నియోజకవర్గం కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ పి. శ్రీనివాసరావునిన్నిక్కడ ఖండించారు. శ్రీ శ్రీనివాసరావుపత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తాము నిన్న సూర్యాపేటలో మిత్రుడయిన తెలంగాణా ప్రజాసమితి కార్యకర్త ఒకరి ఆహ్వానంపైన ఆయన యింటికి వెళ్ళానని, అప్పుడు ఆ ఇంటిలో వున్న కొందరు ప్రజాసమితి కార్యకర్తలు తాము ప్రత్యేక తెలంగాణా నిర్మాణమును సమర్థించుతున్నట్లుగా ఇలవంతంగా ఒక ప్రకటనపై సంతకం చేయించుకుని దానిని పత్రికలకు విడుదల చేశారని తెలియజేశారు.

ఆ మిత్రుని యింటిలోపలకు వెళ్ళగానే లోపలవున్న ప్రత్యేక తెలంగాణావాదులు వెంటనే బయటకువచ్చి యింటిచుట్టూ నిలబెట్టివున్న తనజీపు అద్దాలు పగలగొట్టి పాడుచేశారని అన్నారు. వారిబెదరింపుకు తప్పించుకోవడం కోసం ప్రత్యేక తెలంగాణా నిర్మాణాన్ని మర్థిస్తున్నట్లు కాగితంపై వ్రాసియిమ్మని, అది తనదగ్గర పెట్టుకుంటే వారు అల్లరి చేయకుండా వెళ్ళిపోతారని ఆ తరువాత ఆ కాగితం తీసుకుపోవచ్చునని, తన మిత్రుడుసూచించారనీ యీ మాటలు నమ్మి తాను అలాగే చేశానని, కాని వారంతాకలసి దానిని పత్రికలకు విడుదల చేశారని తానుమాత్రం సమైక్య ఆంధ్రప్రదేశ్‌నే గట్టిగా బలపరుస్తున్నానని శ్రీ శ్రీనివాసరావు వివరించారు.

ఎప్పటికప్పుడు వాతావరణాన్ని తెలిపే కంప్యూటర్

న్యూఢిల్లీ జులై 13: ఢిల్లీలోనివాతావరణ పరిశోధక కేంద్రంలో నిర్మాణాలు చేయనున్న ఆధునిక విద్యుత్ కంప్యూటర్ సహాయంతో ప్రతి ఆరుగంటలకొకసారి భారతదేశంలోని వాతావరణం తెలిపే ఒక కొత్త పటాన్నితయారు చేయటాని వీలుకలుగుతుందని తెలుస్తున్నది.

ఈ కంప్యూటర్ నిర్మాణానికై కుదిరిన ఒప్పందంపై భారతదేశం తరపున డాక్టర్ పి. కె. కోటేశ్వరమ్, డా. బి. ఎం. తరపున శ్రీ ఎ. ఎల్. టి. టేలర్ సంతకాలు చేశారు.

భారత దేశంలో కంప్యూటర్ సహాయంతో వాతావరణం తెలిపే పద్ధతి ఒప్పందం అయిన ప్రగతి అని శ్రీ కోటేశ్వరమ్ పేర్కొన్న విలేకరుల సమావేశంలో చెప్పారు.

రాష్ట్రపతి పదవికి పోటీ: పక్షాల సన్నాహం

న్యూఢిల్లీ, జులై 13: రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డిని నిలబెట్టాలని కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రపతిపదవికి పోటీ అనివార్యంగా కనిపిస్తున్నది.

నిన్న రాత్రి యిక్కడి సూచనలనుబట్టి ప్రతిపక్షాల తరపున సమిష్టిగా అభ్యర్థిని నిలబెట్టడానికి గల అవకాశాలను గురించి పరిశీలించడానికి వివిధ పార్టీల నాయకులు వచ్చేవారం సమాలోచనలు జరుపగలరని తెలుస్తున్నది.

ప్రజాసోషలిస్టుపార్టీనాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది నిన్న ఇతర పార్టీల నాయకులతో మంతనాలు జరుపుతున్నారు, వీరిలో చాలా మంది వచ్చేవారం మధ్యనాటికి ఢిల్లీలోగలరు కాబట్టి వీరి చర్చ జరుపుకోవచ్చు.

శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావునుగాని తాను సమర్థించగలమని స్వతంత్రపార్టీ యిదివరలోనే వెల్లడించింది.

శ్రీ జయప్రకాష్‌నారాయణ పేరును కొన్ని పార్టీలు సూచించాయికాని అందుకు పోటీ చేయడానికి అంగీకరించలేదు

కాంగ్రెసు పార్టీ తమ అభ్యర్థిని దేశంపై బలవంతంగా రుద్దాలని కాంగ్రెసు పార్టీ యిప్పుడు చూస్తున్నందున ప్రతిపక్షాలన్నీ సమిష్టిగా ఒక అభ్యర్థిని నిలబెట్టాలని ద్వివేది అన్నారు.

---:o:---

కాంగ్రెస్ నాయకత్వ వైఖరి

ప్రజాసమితి కార్యదర్శి నిశిత విమర్శ

హైదరాబాద్, జులై 3: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వ్యవహారాన్ని శాంతియుతంగా నడవడం కోసం తెలంగాణా ప్రజల మద్దతును పొందడంలో కాంగ్రెస్ నాయకత్వం మరో అవకాశాన్ని జారవిడుచుకొన్నదని తెలంగాణా ప్రజాసమితి కార్యదర్శి శ్రీ పి. నరసింగరావు ఇక్కడ అన్నారు.

మామూలు పరిస్థితిని పునరుద్ధరించడం కోసం రాష్ట్రపతి పాలనను విధించాలన్న తెలంగాణా ప్రజల ఏకగ్రీవ కోర్కెను నిరాకరించడం ద్వారా కాంగ్రెసు నాయకత్వం మరోసారి ఈ ప్రాంతం ప్రజలను కోపోద్రిక్తులను చేసినదన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం పార్లమెంటరీ బోర్డు నిర్ణయం బలంతో తెలంగాణా ప్రాంతమంతటా భయోత్పాతం చర్యలకు దిగినదని ఆయన ఆరోపించారు.

స్వశక్తి ద్వారానే అభ్యుదయం సాధన

దేశప్రజలకు శ్రీమతి గాంధీ, మొరార్జీ విజ్ఞప్తి

బెంగుళూరు జులై 13 కష్టించి కృషిచేయాలనీ, ఎక్కువ సంపదను పెంపొందించవలసిందనీ, దేశప్రజలకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

నిన్న సర్వాంకాలం ఇక్కడ కంటీరవ స్టేడియంలో జరిగిన సభలో మాట్లాడుతూ, దేశాభ్యుదయానికి ప్రజలు చేయవలసిన కృషిని గురించి వీరు వివరించారు. వచ్చే కొద్ది సంవత్సరాలలోను సాధించవలసివున్న ఆర్థికాభివృద్ధితో పోలిస్తే, గత రెండు దశాబ్దాలలోను సాధించిన ఆర్థికాభివృద్ధి ఏమీ లేనట్లే అన్నారు.

తమ స్వశక్తిపైనే ఆధారపడి, ఎలాంటి బయటి సహాయం లేకుండా తమ ఆర్థిక లక్ష్యాన్ని చేరడానికి ముందడుగు వేయాలని శ్రీమతి ఇందిరాగాంధి కోరగా, కృతనిశ్చయంతోను, కష్టించి కృషి చేయడం ద్వారాను యీ లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని శ్రీ మొరార్జీ చెప్పారు.

ప్రజలు తమ అన్ని ప్రయత్నాలలోను ఏకమతంతో ఉండి, తమ వనరులను ఎదుర్కొని దేశాన్ని పటిష్ఠం చేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

దేశంనుంచి దారిద్ర్యాన్ని వెడలగొట్టడంలో దేశంలోని ప్రజలందరితోపాటు చేరాలేకాని అవకాశాలకోసం సవాన్ని విడరాదని విదేశీయులకు ప్రధాని ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

ఆశ, విశ్వాసాలతో అన్ని చిక్కులను ధైర్యంగా ఎదుర్కొని, సమాజంలోని అన్ని వర్గాలను సంతృప్తికలిగించే విధంగా దేశాన్ని అభివృద్ధి చేయడానికి తోడ్పడవలసినదిగా శ్రీ మొరార్జీ కోరారు. దేశం అరికంగా అభివృద్ధిని సాధించలేదని కాంగ్రెస్‌వాదులుకూడా అనేదరు చెప్పుతున్నారనీ, కాని 1947 లో స్వాతంత్ర్యం పొందిననాటి స్థితితో పోలిస్తే యింతవరకు సాధించిన అభివృద్ధి స్పష్టంగా కాగలదనీ, కాని యీ అభివృద్ధి చాలదనీ, ఆశుగతి సాధనకు మనం మరింత తాగాలు చేయాలనీ ఉపప్రధాని అన్నారు.

స్వాతంత్ర్యంవల్ల ప్రజలకు ఏమీ మేలు జరగలేదని విమర్శించడం తగదంటూ, కేవలం స్వాతంత్ర్యాన్ని సాధించుకొనడంవల్ల మనం కోరినవన్నీ సమకూరవని వాటికోసం ప్రజలు కృషి చేయాలనీ అన్నారు. అందరూ కష్టించి పనిచేస్తే దేశం మరింత సంపన్నం కావడమే కాక, ప్రతివారికి సంతృప్తి, అర్థవంతమైన జీవితం లభించ కాగలదనీ, అందువల్ల ఆశతో ముందుకుసాగవలసిందనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

---:o:---

సంజీవరెడ్డి అభ్యర్థిత్వం

బలరాజ్ మధోక్ హర్షం

న్యూఢిల్లీ, జులై 13 : రాష్ట్రపతి పదవికి లోక్‌సభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా నిర్ణయమైనట్లు వచ్చిన వార్తలపట్ల పార్లమెంటులో జన సంఘంపక్ష నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ నిన్న హర్షం తెలిపారు.

శ్రీ రెడ్డి అభ్యర్థిత్వాన్ని అన్ని జాతీయ, ప్రజాస్వామ్య పార్టీలు బలపరచగావని తాను ఆశిస్తున్నట్లు శ్రీ మధోక్ చెప్పారు.

---:o:---

పరీక్షల బహిష్కరణ నిర్ణయం

వరంగల్, జులై 13: తెలంగాణా ప్రాంతంలోని పారిశ్రామిక శిక్షణా సంస్థలలోని విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘంవారు జులై 14 న ప్రారంభం కానున్న పరీక్షలను బహిష్కరించాలని నిర్ణయించారు.

దక్షిణ వియత్నాం ప్రతిపాదనలు

హనోయ్‌కి నిక్సన్ సూచన

వాషింగ్టన్, జులై 1 : నిజమైన సమాలోచనలకు, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు హనోయ్ సంసిద్ధంగా ఉన్నట్లయితే, దక్షిణ వియత్నాం మొన్న చేసిన ప్రతిపాదనలు సంఘర్షణ సత్వర పరిష్కారానికి మార్గం చూపగలవని అధ్యక్షుడు శ్రీ నిక్సన్ మొన్న ఇక్కడ చెప్పారు.

"ఎదటి పక్షంవారు నిజంగా శాంతిని వాంఛిస్తున్నట్లయితే, న్యాయ సమ్మతము వరళము అయిన పరిష్కార సాధనకు ఇప్పుడు దాని ముందు సమగ్రమైన ప్రతిపాదనలు ఉన్నాయి" అని శ్రీ నిక్సన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

"హనోయ్ ఈ దోరణిలో మాట్లాడుతే మేము కూడా సరసంగానే ఉంటాం" అని ఆయన చెప్పారు.

కాలహరణం చేయడంవల్ల హనోయ్‌కికలిగే ప్రయోజనం ఏమీ ఉండదని కూడా శ్రీ నిక్సన్ అన్నారు.

వియత్నాం యుద్ధంలో ఇప్పుడు ఏర్పడిన విరామం కొనసాగినట్లయితే దక్షిణ వియత్నాం నుంచి మరికొంత సైన్యాన్ని ఉపసంహరించే విషయం పరిశీలించడం త్వరలో జరుగుతుందని వైట్ హౌస్ ప్రతినిధి తెలియజేశారు.

దక్షిణ వియత్నాంలో పరిస్థితి జాగ్రత్తగా పరిశీలించబడుతున్నదని, ఇప్పుడు యేండిన విరామం యుద్ధ తీవ్రత తగ్గించుటకు సూచన అవునో కాదో ఇప్పుడప్పుడే చెప్పడం సాధ్యం కాదని ఆయన వివరించారు.

సాగర్ కాల్వలో ప్రమాదానికి లోనైనవారికి తక్షణసహాయం

మంత్రి విజయభాస్కరరెడ్డి హామీ: 8 మంది మృతి మేమరణించారని వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూలై 13: నాగార్జున సాగర్ ఎడమకాల్వ ఏడవమైలువద్ద గోడ కడుతుండగా క్రితంలోజ వర్షంవల్లరాళ్ళు పడి, ఆ గోడ కూలింపనీ, యిందువల్ల 8మంది మరణించారనీ, యిది దురదృష్టకరమైన సంఘటన అనీ రాష్ట్ర సహకార మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు.

ప్రమాదం జరిగిన స్థలానికివెళ్ళి మంత్రి నిన్న రాత్రి 8 గంటలకు యిక్కడికి వచ్చారు.

17వ తేదీన కాల్వలోనికి నీరువదలాలని పని త్వరితగతిని చేసే యత్నానికితోడు, ఆ క్రితంలోజవర్షంకూడా పడిందని ఆయన అన్నారు.

అనుమతిలో గాయాలతో చేరిన 16 మందిలోను ఒక స్త్రీకిమాత్రం ఎముక విరిగిందనీ తక్కినవారికి స్వల్పగాయాలు తగిలినదనీ చెప్పారు.

ప్రమాదానికి లోనైనవారికందరికీ నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించడంజరుగుతుందని కూడా ఆయన తెలిపారు. సహాయ కార్యక్రమం పూర్తి అయినట్లుకూడా చెప్పారు.

ఆయనతోపాటు శాసన సభ్యులు శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య, శ్రీ నిమ్మల రాములు శ్రీ నారాయణరెడ్డి వెళ్ళారు.

చనిపోయిన ఎనిమిదిమందిలోను నలుగురు స్త్రీలనీ, వీరంతా రామన్నగూడెంలోని మెస్త్రీతండా అనే కొండజాతికి చెందినవారనీ యు. ఎన్. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తోంది.

చనిపోయినవారిపేర్లు: మీరావీర్తబాయి 15, రామవర్తిబోడి 25, పురాలిచ్చలి 13, పోతియదాసిలి 30, వీరంతా స్త్రీలు. రామవర్తలమినియా 48, రామావర్తబోడియా 35, మీరావర్తకాంతియా 22, మంచెర్లబీమ 25.

రాష్ట్రసహకారశాఖమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి యీ ప్రమాదం జరిగినచోటికి నిన్న వెళ్ళగానే ప్రమాదంలో చనిపోయిన వారికుటుంబాల సభ్యులు ఘొల్లున ఏడుస్తూ ఆయననుచుట్టుముట్టారు. వారిని మంత్రి ఓదారుస్తూ చనిపోయినవారి కుటుంబాలకు ఆర్థిక సహాయమేగాక, వీలైనంత యితర సహాయం కూడా చేయడం జరుగుతుందని హామీ యిచ్చారు.

మంత్రి, సివిల్ఇంజనీర్లు విజయవురి అనుపత్రికివెళ్ళి, గాయపడినవారికి సానుభూతిని తెలియజేశారు.

చనిపోయినవారికి శవపరీక్ష అనంతరం అంత్యక్రియలకు ప్రత్యేక్ష అధికారులు ఏర్పాటు చేశారు.

వచ్చేగురువారంనాడు సాగర్ కుడి, ఎడమ కాలువలలోనికి నీటిని వదలాలని అధికారులు నిశ్చయించారు. అందువల్ల యీ గోడపని సోమవారంలోగా పూర్తికావలసివుంది. ఈ పని పూర్తి అయ్యే సమయంలో యీ దుర్ఘటన జరిగింది.

ఇలాంటి సంఘటన జరగడం యిది రెండవ సారి. 1967లో నాగార్జునసాగర్‌దాం మట్టికట్టకూలి 11 మంది చనిపోయారు.

జల్లులు పడడంవల్ల శిథిలాలను తీసివేసే కార్యక్రమం మందకొడిగా సాగింది. ఎనిమిది శవాలు దొరికాయని, అందులో నాలుగు స్త్రీ శవాలని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

విజయవురి అనుపత్రిలో చేరిన 16 మందిలో అయిదుగురికి అపుట్‌పేషంట్‌లుగా చికిత్సచేసి యింటికి పంపారు. మిగిలినవారికి ప్రమాదం లేదని తెలుస్తున్నది.

జంట నగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, జులై 13: హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో హైదరాబాద్ శాంతిభద్రతల డిప్యూటీ పోలీసు కమిషనర్ అనుమతిలేనిదే నలుగురుకంటే ఎక్కువ మంది గుమికూడడంను ఊరేగింపులు జరుపడంను నిషేధిస్తూ జంటనగరాలలో పోలీసు కమిషనర్ ప్రకటన చేశారు.

బహిరంగ సభలలో కత్తులు, కర్రలు, తుపాకులు బల్లాలు మొదలైనవి ధరించి తిరగడాన్ని, రాళ్ళు మొదలైనవి పుచ్చుకోడాన్ని దిష్టిబొమ్మలు పుచ్చుకోడాన్ని నిషేధించారు.

13వ తేదీన 24 గంటలపాటు ఈ నిషేధం అమలులో వుంటుంది.

విధినిర్వహణలోవున్న పోలీసు, సైనిక సిబ్బందికి, పెండ్లి ఊరేగింపులకు యిది వర్తించదు.

ఆకాశవాణి

మంగళవారం, జులై 15

హైదరాబాద్ ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 విజయవాడ వరి 7.45 సంకీర్తనం 8.30 విజయవాడ వరి.

మ:—11.45 పాటశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 పద్యపఠనం 7.30 వార్తావాహిని 7.35 లలితసంగీతం 7.45 వార్తావాహిని 8.00 మీరుకోరిన పాటలు 8.30 వి. పరమస్వతి:వీణ 9.15 భారత భారతి 9.30 సంక్షిప్తశబ్ద చిత్రం 10.35 జనగణమన.

హైదరాబాద్ బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా: 5.55 సుండి రా: 10.35 వరకు

(217.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 భజన్.

మ:—2.00 శాస్త్రీయసంగీత్ 2.20 శాస్త్రీయసంగీత్.

రా:—8.00 ప్రసంగం 8.25 వాద్య సంగీత్ 9.00 చిత్రపట్ సే 10.00 భజన్ 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలంపనులు 7.15 వేణువు 7.45 సంగీత శ్రవణ 8.30 చల్లపల్లి కృష్ణమూర్తి.

మ:—11.45 పాటశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 జపిడి పంటలు.

సా:—5.30 వేణువు 6.15 పురాణ కాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కబ్బలత 7.15 పంటసీమలు 7.45 రేడియోవార్తావాహిని 8.15 ఢిల్లీపండితో 8.25 నాదసుధ 9.15 భారత భారతి 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 ఆ. భ. రూ. కార్యక్రమం 8.00 వాద్యసంగీతం 8.15 పి.కె.సల్య 8.45 గీతమంజరి 9.15 వి. పద్మావతి: వీణ 9.45 కె. ఎస్. వెంకటరామన్ 10.30 పాపాలై.

మ:—12.00 వి. పద్మావతి: వీణ 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్య గోష్ఠి.

సా:—6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.15 సీరియల్ నాటిక 8.45 వాద్య సంగీతం 9.15 నాదస్వరం 10.30 చిత్రగానం 11.00 జనగణమన.

ప్రతి

REGD. TRADE MARK

లక్ష్మీ విష్ణు సూటింగు...

ఈ వివిధ రంగుల మరియు డిజైనుల సూటింగులో సమయమునకు, వాడుకకు మరియు వ్యక్తిత్వమునకు తగిన వాటిని ఎన్నుకోండి.

....అందమైన వారిని యింకా అందముగా కనపడేలా చేస్తుంది

లక్ష్మీ విష్ణు కాటన్ మిల్స్ లి., బొంబాయి, విజ్ఞాన్-పోలాపూర్.





బజాజ్ పంఖాలు

అందమైన ఆకారముగల ఎలక్ట్రిక్ పంఖాలు దప్పకుండా పని చేస్తాయి, వీటిని తక్కువ గాలిని యిస్తాయి. ఇవి ఎక్కువ గాలిని యిచ్చేలా డిజైనుచేయబడినవి కనుక తక్కువ ఖర్చులో ఎక్కువ సామర్థ్యమైన పని అవుతుంది. ఈ పంఖాలన్నీ యీ పంఖాలలో అనేక స్పీడ్ అమరికలు మరియు సౌకర్యాలతో పరిశ్రమనపై పరిశుభ్రముగా పొందుపరచబడినవి.

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
45-47, వీర్ నారిమన్ రోడ్, బొంబాయి-1.
ఇండియా అంతటా బ్రాంచీల కలదు

ఓగలె ప్రభాకర్ లాంతరు



కన్ను పొడుచుకొన్నా కనపడని చీకట్లో, రాళ్లూ రప్పలూగల చోట్ల, ఎగుడు దిగుడుగా ఉండే కొండ దారుల్లో, చెట్టూ పుట్టల్లో, పురుగూ పుట్రా ఉండే చోట్ల, వెలుగునిచ్చి చక్కగా దారి చూపుతుంది.

ఓగలె గ్లాస్ వర్క్స్ లిమిటెడ్,
ఓగలెవాడి, జిల్లా: సతారా.

వైరా కట్టెలేరు వంతెనల పునర్నిర్మాణంలో రైల్వే ఇంజనీర్ల ప్రతిభ సామర్థ్యాలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

మధిర, జూలై 13: సుమారు రెండున్నర మైళ్ల దూరం రైల్వే కట్టకు గండ్లు పడటం రైల్వే చరిత్రలోనే అపూర్వం అంటున్నారు. ల గండ్లన్నీ పూడ్చి మళ్లీ ఒక నెల రోజులలోపే రైళ్ల రాకపోకలు ప్రారంభం చేయుకల్గటం అంతకన్నా అపూర్వమేమో!

దక్షిణ మధ్యరైల్వే చీఫ్ ఇంజనీయర్ (కన్‌స్ట్రక్షన్) శ్రీ ఎం. ఆర్. రెడ్డి నాయకత్వాన శ్రీ పి. శ్రీనివాసరావు (ఇంజనీయర్ ఇన్ చీఫ్) శ్రీ వి. సూర్యనారాయణయ్య (స్పెషల్ డివిజనల్ ఇంజనీయర్, (బీవన్) శ్రీ గౌతం (అసిస్టెంటు ఇంజనీయరు) మొదలగు ఇంజనీయర్లు యీ అసాధారణమైన కార్యాన్ని అత్యంత ప్రశంస పూర్వకంగా అనుకున్నంత దానికన్నా 10 రోజులు ముందుగానే పూర్తి చేసి నిర్వహించారు.

ఇటీవలి తుఫాను వరదల వలితంగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు సుమారు 40 రోజుల పాటు రైళ్ల రాకపోకలు స్తంభించి పోయాయి. తెలంగాణా అందోళన రోజులలోనే యీ తుఫాను భీభత్సం జరగటం కూడా ఆశ్చర్యకరంగా కనిపిస్తోంది. కృష్ణా జిల్లాలోని ఒట్టేరు నది పొంగి, ఎర్రుపాలెం, తొండం గోపవరం మధ్యలో 1వ్వర కిలో మీటర్ల దూరం రైల్వే కట్ట గండ్లు పడి దెబ్బతినింది.

26 వేల మనుషులుడుగుల మట్టి త్రవ్వి యీ గండ్లన్నీ పూడ్చవలసి వచ్చింది.

రైల్వే శాఖకు చెందిన కార్మికులు ప్రయాటేటు కంట్రాక్టరు శ్రీ కోదూరు తిమ్మయ్య చౌదరికి చెందిన కార్మికులు యీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పనికి 6 లక్షల రూపాయిల ఖర్చు అయిందని అంచనా. రోజుకు 2500 మంది కార్మికులు 25 రోజుల పాటు పని చేశారు.

వైరా నది

అలాగే ఖమ్మం జిల్లాలోని వైరా నది పొంగి వైరా నదిపైన ఒక బ్రిడ్జిన్ తుడిచి పెట్టేసింది. ఈ బ్రిడ్జిని 8స్పాన్లు బ్రిడ్జి, ఒక్కొక్క స్పానుకుమధ్యదూరం 60 అడుగులు. మొత్తం బ్రిడ్జి పొడవు 480 అడుగులు. ఒక్క స్పాను మీది గర్డరు తప్ప మిగతా 7 గర్డర్లన్ని ప్రవాహంలో కొట్టుకు పోయాయి.

ఒక్కొక్కటి 2 టన్నుల బరువుండే ఈ గర్డర్లు రెండు మైళ్ల దూరంలో తలా ఒక మూలకు కొట్టుకు పోయాయి. రెండువయర్లు ఒక ఎలెక్ట్రిమెంటు కూలిపోయాయి. రైలు పట్టాలు అష్టవంకరులు తిరిగి గందరగోళంగా అక్కడక్కడికి కొట్టుకు పోయాయి.

ఈ నదిపై డబుల్‌లైను ఉండటంవల్ల రెండు బ్రిడ్జిలున్నాయి. ఒకటి పాతది, రెండవది క్రొత్తది. ఇపుడు కూలి పోయింది పాత బ్రిడ్జి. క్రొత్త బ్రిడ్జి బాగానే ఉంది. కూలి పోయిన బ్రిడ్జిని రిపేరు చేయించి తాత్కాలికంగా రాకపోకలు సాగిస్తారు. ఈ పనిపూర్తి అయి డబుల్‌లైను నడిపేందుకు మరో నెల రోజులు పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతంయిక్కడ పని చేస్తున్నరైల్వే ఇంజనీయర్లు ప్రదర్శిస్తున్న శ్రద్ధ, చొరవ, చురుకుతనం చూస్తే మరోపదిహేను యిరవై రోజులలోనే పని పూర్తి కావచ్చు. అప్పటికి డబుల్‌లైన్లు నడుస్తాయి. ఐది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే.

శాశ్వత ఏర్పాటుగా యీ రెండు బ్రిడ్జిల మధ్య ఒక నూతన బ్రిడ్జి నిర్మాణంకాబోతోంది. అదిపూర్తి కాక పోవటానికి మరో సంవత్సరం పడుతుందని అంటున్నారు.

ఈ రెండు బ్రిడ్జిలకు యిరువైపుల రైలు కట్టకు పొడుగునా గండ్లుపడ్డాయి. ఈగండ్లు పూడ్చి రైల్వేలైను పునర్నిర్మాణం చేయటానికి అధికారులు, కంట్రాక్టర్లు రాత్రింబగళ్లు నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు, వెలుపుకూడా త్యాగంచేసి పనిచేస్తున్నారు. రైల్వే లైను పొడుగునా విద్యుద్దీపాలు వెలిగించి రాత్రిళ్లు పని చేస్తున్నారు.

ఇక్కడ కూడా మట్టిపని రైల్వే శాఖ కార్మికులతో పాటు ప్రయివేటు కంట్రాక్టరు పాలు నీరింగ్ యింజనీయరింగ్ సిండికేటువారి కార్మికులు కూడా పనిచేస్తున్నారు. ఈ సందర్భంలో యిక్కడ పని సేకరణ కోసం తాత్కాలికంగా ఒక క్రొత్త స్టేషన్ వైరా బ్రిడ్జి కాబిన్ వెలిసింది.

వైరా నది వెడల్పు సుమారు 500 అడుగులు మాత్రమే. అయితే ఈ వరదల కాలంలో అది ఒక గోదావరి మహానదికివలె పరవళ్లు త్రొక్కింది. 10 వేల అడుగులకు విస్తరించి పారింది.

ఈ రెండు నదుల వరదల మూలంగా దెబ్బతిన్న రైల్వేకట్ట 2న్నర మైళ్లు. 45 లక్షల మనుషులుడుగుల మట్టి పని జరిగింది. ఈ మట్టి పనికి గాని, రైల్వే లైను వేయటానికే కాని, క్రొత్త బ్రిడ్జి నిర్మాణానికి కాని మొత్తం 1 కోటి 20 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. రోజుకు 9000 మంది చొప్పున కార్మికులు పని చేశారు. నూతన బ్రిడ్జి నిర్మాణానికి మాత్రమే 30లక్షల రూపాయలు అవుతుందంటున్నారు.

సెంట్రల్ రైల్వే ఇంజనీర్లు

దక్షిణ మధ్యరైల్వే మండలంలో యీ వరదల మూలంగా దెబ్బతిన్న రైలు మార్గాన్ని సరిచేసేందుకు సెంట్రల్ రైల్వే అధికారులు కూడా అయిదుగురు యిక్కడికి తరలించబడ్డారు. వారంతా యిదివరలో ఇక్కడ కొంత కాలం పనిచేసిన వారే కావచ్చు. ఎర్రుపాలెం, తొండం గోపవరం ప్రాంతంలో అసిస్టెంటు ఇంజనీయరు శ్రీ గౌతం పని చేస్తున్నారు.

ఆయన యిది వరలో మూడు నాలుగు సంవత్సరాలు ఆ ప్రాంతంలోనే పని చేశారుట. ఆ ప్రాంతపు ప్రజలందరూ ఆయనకు పేరు పేరునా తెలుసు. ఎన్నించింది పాతియానా ప్రాంతమే అయినా ఆయన ఆంధ్ర ప్రాంతపు వ్యక్తిగానే వ్యవహరిస్తున్నారు.

రైళ్ల వేగం

ఇక పని ఎంత వేగంగా అయిందో పని పూర్తి అయింతరువాత నడుపు బడుతున్న రైళ్లు మాత్రం అంత నిదానంగా నడుస్తున్నాయి. చీమనడకనడుస్తున్నట్లుకనిపిస్తోందిమామూలు గంటకు 100 కిలోమీటర్ల వేగం మళ్లీ ఎప్పటికి పుంజుకుంటుందో చెప్పలేము.

తుఫాను భీభత్సం

తుఫాను అయిపోయిన 40 రోజుల తరువాత కూడా యిప్పుడు ఆ ప్రాంతం చూస్తే ఎంతో భీభత్సం లాగేనే ఉంది. ఒకవైపు కొట్టుకుపోయిన రైలు పట్టాలు, అవినాన వంకరలు తిరిగి ఒక చోట పడివున్నాయి. మెలికలు తిరిగిన టెలిఫోను, టెలిగ్రాఫ్, విద్యుచ్ఛక్తి స్తంభాలు యిప్పటికీ అలాగే వున్నాయి. బ్రిడ్జి గర్డర్లు దూర దూరాలకు కొట్టుకోపోయి పడివున్నాయి. కొట్టుకు పోయినకొయ్య స్లీపర్లను మరల పేకరించి గుట్టల గుట్టలుగా ఉంచారు. క్రొత్త యినుపస్లీపర్లను యిప్పుడు వాడుతున్నారు. రైలు కట్ట పొడుగునా భూమి త్రవ్వి కందకాలు పూడుస్తున్నారు. కొత్త కట్టగా కనిపిస్తోంది.

వేల మట్టానికి రైల్వేలైను సుమారు ఖరై అయిదు ముపై అడుగుల ఎత్తులో ఉంది.

వైరా బ్రిడ్జి ప్రాంతంలో వరదలకు ఇవాల కొట్టుకు పోయాయి. ఇప్పుడు యీ మట్టి పని త్రవ్వకాలు చేయటానికి మొదట్లో పని వారు చాలా వండేహించారు. ఎక్కడ ఏశవాన్ని పూడ్చి పెట్టాలో! ఎక్కడ త్రవ్వితే ఏ శవం లేచి ఎస్తుందో అని వారి భయం.

అప్పుడే అక్కడి దృశ్యం యింత భీభత్సంగా కనిపిస్తుంటే వేలకు 30 అడుగుల ఎత్తున మన్ను రైల్వేలైనుపై పారుతూ ప్రవహిస్తున్న వరదల్లో అక్కడి దృశ్యం ఎలా ఉండేదో ఊహించడం కూడా కష్టంగానే కనిపిస్తోంది. ప్రకృతిప్రళయతాండవం చేసివుండాలి.

అప్పుడు ప్రవహించింది 'వైరా' నది కాదని అది 'వైరం' నది అని ప్రజలు భావించారు.

తెలంగాణాలోని ఖమ్మం జిల్లాలోని యీ నదికి వైరం ఎవరితోనో అర్థం కావటం లేదు. తెలంగాణాలో మాదిరిగానే యీ వైరంఅక్కడి వారిని కూడా హతమారుస్తోంది.

దెందుకూరు

ఈ తుఫాను భీభత్సం వల్ల తొండల గోపవరంకు అవతల, మధిరకు యివతల రైళ్లు నిలిచి పోయాయి. ఇటు రైళ్లను విజయవాడకు అటు రైళ్లను భాజీపేటకు తరలించటానికి మూడు రోజులు పట్టింది. ఈమూడురోజులు ప్రయాణికులు రైళ్లలోనే కావురం, రైలు పెట్టెల ఆవతలంతా వర్షం. క్రిందంతా ఒక మహా సముద్రం. ప్రయాణికులకు అన్ని పానాదులులేవు. పనికారణంకు పాలుకూడా లేవు. అంతా పస్తులే. ఉప వాసాలే.

తొండల గోపవరంకు మధిరకు మధ్యలో రైల్వేలైను పనివంటనే దెందుకూరు అనే గ్రామం వుంది. తొండల గోపవరం వద్ద నిలిచి ఉన్న రైలులో ప్రయాణం చేస్తున్నసికింద్రాబాద్, సెక్షనలో పని చేస్తున్న ఒక చిన్నఉద్యోగి శ్రీ దిరిశాల వెంకటరెడ్డి నాయుడు సాహసించి ఆ వానలో మెడలోతు నీళ్లలో సుమారు మూడు మైళ్లు నడిచి ప్రాణాలు లెక్క చేయకుండా ఆ గ్రామస్తులకు రైలు ప్రయాణికుల అవస్థలను వివరించారని, అంతటు గ్రామస్తులంతా ఒక్కుమ్మడిగా బయలుదేరి యింటింటా వంటలు వండి, పాలు, పిండి వంటలు తయారుచేసి రైలు వద్దకు తెచ్చి ప్రయాణికులకు అందజేశారని ఆ గ్రామస్తులు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు. ఈ భోజన పదార్థాల సరఫరా విషయంలో కూడా వెంకటరెడ్డి నాయుడు ఎంతో కష్టపడి సహాయపడ్డారని ఆయనకు తమ కృతజ్ఞతను దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరుకు కూడా అందచేశామని వారు తెలియ చేశారు.

ఈ గ్రామస్తులు ప్రదర్శించిన అపూర్వ త్యాగానికి కృతజ్ఞతగా రైల్వే ఉన్నతాధికారులు ఆ గ్రామానికి ఒకరైల్వేహాల్టు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇటీవల రైల్వే మంత్రి శ్రీ రాజేంద్రసింగ్ యీ ప్రాంతం దర్శించినపుడు యీ విషయం ప్రకటించబడింది. అయితే గ్రామస్తులు కూడా యీ హాల్టు నిర్మాణానికి కొంత శ్రమదానం చేయాలని కోరారు. వారి కోరికను మన్నించి గ్రామస్తులంతా తమ శ్రమదానాన్ని ప్రారంభిస్తున్నారు.

———:o:———

బండారులంక వద్ద బస్సు ప్రమాదం

జామీనుపై విడుదలచేసిన డ్రైవరు తిరిగి అరెస్టు

అంబాజీపేట, జూలై 13: జూన్ 30 వ తేదీన ఇప్పటికు సమీపంలోని బండార్లంక కాలికవంతెనవద్ద జరిగిన బస్సు ప్రమాదం సందర్భంగా, అంబాజీపేట సబ్ ఇన్‌స్పెక్టరు జామీనుపై విడుదలచేసిన బస్సు డ్రైవరుమ, వదిలిచేసిన బస్సును, అవలపురం సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ప్రేమయ్యగారు మధ్య మధల కస్టడీలోకి తీసుకున్నారు. చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎమ్. వి. సుబ్బారావు బస్సు మెకానికల్ కండిషన్‌ను తనిఖీ చేశారు. ఈ ప్రమాదంలో శ్రీ పార్కిడిపల్లి వెంకట్రాజా చనిపో యారు. (స్వ.వి.)

రాష్ట్ర వార్తలు

ప్రధానిచే మొదటగా గిరి పేరు ప్రతిపాదన

(1 వ పేజీ తరువాయి)

కాను. రాష్ట్రపతి పదవి పార్టీ పదవి కాదన్న సూత్రం పైననే నేను అభ్యర్థిని ఎన్నిక చేయాలని కోరాను. ప్రస్తుతం దేశంలో పలు పార్టీల ప్రభుత్వాలు వున్నాయి. కనుక రాష్ట్రపతి కాంగ్రెస్ అభ్యర్థి మాత్రమే కాకూడదని నా భావం. అభిప్రాయ సేకరణ జరుగాలని నేను భావించాను.

ప్రశ్న: ఇందులోని సూత్రం ఏమిటి?

జ: రాష్ట్రపతి ఎన్నిక జరిగేటప్పుడు అభ్యర్థి విషయంలో సాధ్యమైనంతవరకు అన్ని పార్టీల అభిప్రాయం తెలుసుకొనాలి.

ప్ర: డా. జాకీర్‌హుస్సేన్ ఎన్నిక జరిగినప్పుడు ప్రతిపక్షాలన్నీ డా. రాధాకృష్ణన్‌ను బలపర్చాయి కదా? అప్పుడు అభిప్రాయ సేకరణ మాత్రం పర్తించలేదా?

జ: ఆ సమయంలో నేను కలుసుకున్న వారందరూ సిద్ధాంతం కోసరం డా. హుస్సేన్‌ను వ్యతిరేకించాలే కాని, వారికి డా. హుస్సేన్ పై వ్యక్తిగత వ్యతిరేకత లేదు.

ప్ర: ఈ సారి మీరు అభిప్రాయ సేకరణ సాగించారా?

జ: పార్లమెంటులోని యితర పార్టీలను సభ్యులను కలుసుకుని నేను చర్చ జరిపినప్పుడు వారు శ్రీ గిరి అభ్యర్థిత్వానికి సుముఖంగా వున్నారు. అందుచేత మొదట నేను ఆయన పేరును చెప్పాను. శ్రీ గిరి పేరు వారికి ఆంగీకృతం కాకపోతే మరొక పేరుచెబుతానని నేను చెప్పాను.

ప్ర: శ్రీ సంజీవరెడ్డిని బలపర్చటానికి జనసంఘ నిర్ణయించింది కదా?

జ: ఏయే పార్టీలు ఏమేమి చెప్పాయో నేను చెప్పదల్చుకోలేదు. మొదట చెప్పింది కాదని వారు అనవచ్చు కదా?

ప్ర:—శ్రీ జగ్జీవన్‌రాం ప్రతిపక్షాల మద్దతును పొందే వారని మీరు నమ్ముతున్నారా?

జ:—ప్రతిపక్షాలతో మాట్లాడినప్పుడు నేను ప్రత్యేకంగా ఎవరినీ బలపర్చలేదు. ఉన్న అభ్యర్థులు నీరు అని నేను జాబితా చూపాను. ఆ జాబితాలో శ్రీ జగ్జీవన్‌రాం పేరు కూడా ఉంది.

ప్ర:—పార్లమెంటరీ బోర్డు నిర్ణయంలోని అర్థం ఏమిటని మీరు అనుకొంటున్నారు? ఇది ఎవరికైనా పరాజయమని మీరు భావిస్తున్నారా?

జ:—నాకు తెలీదు. అర్థం చెప్పవలసింది పత్రికలు. ఇప్పటికే మీరు ఆ పని చేశారుగా.

ప్ర:—ఇది ప్రధానికి అపజయమా?

జ:—నాకు తెలీదు. జీవితంలో ఎన్నో అపజయాలు ఎదుర్కొనాలి.

ప్ర:—అర్థిక విధానం తీర్మానం గురించి మీరు పట్టుబట్టక పోయినట్లయితే రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయం యింకోవిధంగా ఉండేదని అనుకొంటున్నారా?

జ:—నేను అలా అనుకోవటంలేదు. నేను పంపిన పత్రంలో కొత్త అంశాలు ఏవీలేవు. ఇదివరకు చర్చించినవాటినే పునరుచ్చరించాను.

ప్ర:— పార్లమెంటరీ బోర్డు సమావేశానికి ముందుగా మీరు మీ సహచరులతో చర్చలు జరుపారుగదా? వోటింగ్ పరితం చూసిఆశ్చర్య పోయ్యారా?

జ:— చాలా ఆశ్చర్య పోయ్యాను. ఎందుకంటే వోటింగు జరిగిన పద్ధతి విచారకరం.

ప్ర:— చివరి క్షణంలో బోర్డు సభ్యులలో ఎవరి వైఖరి అయినా మారటంమీరు గమనించారా?

జ:—నాకు ఆ సంగతి తెలియదు. వారి వైఖరి గురించి వోటింగుకు ముందు నాకు తెలియదు.

ప్ర:—శ్రీ చవాన్ పంపిన పత్రం (శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి అనుకూలంగా) సంగతి ఏమిటి?

జ:—ఆ సంగతి ఆయనవే అడగండి.

ప్ర:—పార్లమెంటరీ బోర్డులో వోటింగు జరగడం కొత్త కాదు కదా? ఇప్పుడు జరిగిన వోటింగుపై యింత రభస ఎందుకు?

జ:—నిజమే. అసలు యీరభసంయ పత్రికలే చేస్తున్నాయి. వోటింగు జరిగిన పద్ధతి సన్నటి కలవర గెట్టింది.

ప్ర:— పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయం వలన లీవ్ పరిణామాలు సంభవం అని మీరు అన్నారుట నిజమేనా?

జ:—నాకు గుర్తు. ఉన్నంత వరకు ఆ మాటలు నేను అనలేను. ఈ నిర్ణయం వలన సంభవించే పరిణామాల గురించి ఆలోచించాలని మాత్రమే నేను అన్నాను.

ప్ర:—లోక్‌సభ సభాపతి పదవి సంగతి ఏమిటి?

జ:—అది ఖాళీ అవుతుంది (నవ్వు) కొత్త వారిని ఎన్నుకొనవలసి ఉంటుంది.

ప్ర:—రాష్ట్రపతి అభ్యర్థిత్వానికి నామినేషన్ వేసేటప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిత్వంలో మార్పు సంభవమా?

జ:—నాకు తెలియదు.

ప్ర:—శ్రీ జగ్జీవన్‌రాంను మీరు ప్రతిపాదించివప్పుడు ప్రతిపక్షాలు ఆయన పట్ల సుముఖంగా ఉన్నాయా?

జ:—ఈ విషయమై నేను పార్లమెంటులోని వివిధ వర్గాలతోను, వ్యక్తులతోను చర్చలు జరపానని చెప్పానుగదా? ఆ చర్చలలో శ్రీ గిరి, శ్రీ జగ్జీవన్‌రాం పేర్లు బయటకు వచ్చాయి. గాంధి శత జయంత్యుత్సవ సమయంలో ఒక హరిజనుని రాష్ట్రపతిగా ఎన్నుకొనటం చాలా బాగుంటుందని శ్రీ జగ్జీవన్‌రాం పేరును పలువురు బలపర్చారు.

ప్ర:— తమను అభ్యర్థిగా నిర్ణయించకపోతే రాజీనామా చేస్తానని శ్రీ గిరి ప్రకటించారుగదా?

జ:— ఈవిషయం అయనతో నేనుచర్చించలేదు.

ప్ర:— తమను విస్మరించటం జరిగిందని మీరు చర్చలు జరిపిన యితర పార్టీలు భావిస్తాయా?

జ:— నిజంగా నాకు తెలియదు.

ప్ర:— పార్లమెంటరీ బోర్డులో మీమాట చెల్లలేదని ప్రతిపక్షాలతో చెబుతారా?

జ:—ఆ మాట వారితో యీ సరికే పత్రికలు చెప్పాయిగా.

ప్ర:—పార్లమెంటరీ బోర్డులోని ఒకవర్గం భావాలను యీ వోటింగ్ ప్రతిబింబిస్తుందా?

జ:—కావచ్చు. ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధానాలపై నా అభిప్రాయాలకు ఈ వోటింగ్‌కు సంబంధం ఉన్నదని నేను గట్టిగా అనుకొంటున్నాను.

ప్ర:—ఢిల్లీ నుండి బయలుదేరే ముందు శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి పార్లమెంటరీ బోర్డులో మెజారిటీ ఉన్నసంగతి మీకు తెలియలేదా?

జ: —శ్రీ రెడ్డికి మెజారిటీ ఉన్న సంగతి నిజంకాదని కొందరు చెప్పిన మాటలను నమ్మినందుకు నేను విచారిస్తున్నాను.

ప్ర:—మీరు ఎవరిని బలపరుస్తున్నారో శ్రీ రెడ్డిని బలపర్చే వారికి చెప్పలేదని ఒక అభిప్రాయం ఉన్నది. మీరు మీ అభిప్రాయం చెప్పినప్పుడు, వారు తమ అభిప్రాయాలను ఎలా చెప్పగలరు?

జ:—వివరాలను గురించి మాట్లాడటం వలన లాభం ఉంటుందని నేను అనుకోను. అనేక సందర్భాల్లో నేను వారి సలహాలు అడిగాను. వారి భావాలకు వ్యతిరేకంగా ఒక వ్యక్తిని నిలబెట్టాలని నేను ఆలోచించలేదు.

ప్రశ్న:—శ్రీ సంజీవరెడ్డికి అభినందనలు తెలుపుతూ టెలిగ్రాం పంపారా?

ప్రధాని యీ ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.

ప్ర:—రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో బహిరంగంగా విబేదాలు తలెత్తాయి కాబట్టి వోటింగ్‌లో కొందరు పార్టీ ఆదేశాన్ని ధిక్కరిస్తారని అనుకొంటున్నారా?

జ:—ఇటువంటి సున్నిత విషయాన్ని ఇప్పుడు చర్చించరాదు.

ప్ర:—నిన్నటి సమావేశంలో శ్రీ గిరి పేరును మీరు ప్రతిపాదించలేదని తెలుస్తున్నది. నిజమేనా?

జ:—అయన పేరు నేను మొదటే ప్రతిపాదించాను. యు. ఎన్. ఐ

విశాఖపట్నంలో గ్రంథాలయం

విశాఖపట్నం, జూలై 13: సున్నం వీరరాజు స్మారక క్లబ్బు గ్రంథాలయమునకు ఇటీవల శ్రీ తెన్నేటివిశ్వనాథం ప్రారంభోత్సవంచేశారు. గ్రంథాలయాలు నేటి మానవుని సామరస్య మార్గములో తీర్చిదిద్దినవాడే లోకకల్యాణం చేకూరుతుందని శ్రీ తెన్నేటి చెప్పారు.

శ్రీ సున్నం వీరరాజు కవి ఛాయాచిత్రమును కూడా శ్రీ తెన్నేటి ఆవిష్కరించారు.

సభకు శ్రీ పురిపండా అప్పలస్వామి అధ్యక్షత వహించారు. తేటతెల్లమైన తెనుగు నుడికారంతో కావ్యాలను రచించి ధన్యజీవి అయిన కీ. శే. వీరరాజు కవికి స్మారక చిహ్నంగా క్లబ్బుని, గ్రంథాలయాన్ని నెలకొల్పడం ప్రాంతీయులందరికీ ఆమోదం కల్గించిందని సభాధ్యక్షులు చెప్పారు.

కీ.శే. సున్నం వీరరాజు కవి ఛాయాచిత్రాన్ని చిత్రించిన శ్రీ కొసనాపతయాచార్యులను క్లబ్ వక్షమున శ్రీ తెన్నేటి విశ్వనాథం చందన తాంబూల శాలువాలతో సత్కరించారు. పద్మశ్రీ దివాకర్ల రామమూర్తి, కాశీరి నరసింగరావు, తియ్యాల రామశర్మ, వసంతరావు రామకృష్ణారావు, వాడేవు చలమయ్య, కల్యాణం వీరస్వామి సభలో ఉపన్యసించారు.

గ్రంథాలయమునకు శ్రీ తియ్యాల శంకరయ్య పుస్తకాల బీరువా, శ్రీ తెన్నేటి విశ్వనాథం గాంధి సాహిత్యాన్ని బహూకరించారు.

మంగళగిరిసమితిలో తుఫాన్ బాధితులకు వస్త్రదానం

మంగళగిరి, జూలై 13: మంగళగిరి సమీపములో ఉన్న కృష్ణాయపాలెం గ్రామములో 100 మందికి చీరలు, దోవతులు ఉచితముగా పంచిపెట్టడమైనది.

గుంటూరు స్త్రీల క్లబ్బుకు చెందిన శ్రీయుతులు సుశీలమహాంతి, పద్మావతిరావు, రాజకుమారి ముక్కామల, కుమారి టి.ఆర్. శకుంతల పంపకం కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉదయం చినకాకానిలో సుమారు 1000 మందికి అల్పాహారం ఏర్పాటుచేశారు. సమితి అధ్యక్షులు శ్రీ అనుపురెడ్డి వెంకట్రావి రెడ్డి, తాశీల్దార్ శ్రీ నొక్కు సూర్యనారాయణ బి.డి.ఒ. శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాశీల్దారు శ్రీ కన్నంసాహెబ్ అల్పాహార కార్యక్రమం, బట్టల పంపకం ఏర్పాటుచేశారు.

కృష్ణాయపాలెంలో 130 కుటుంబాలకు తుఫాను బాధితులకు రూ. 10,600 నగదు రూపంలో పంచిపెట్టారి. జిల్లా సహాయ జననంబంధ శాఖాధికారి శ్రీ ఎస్. గోపాల కృష్ణమూర్తి, బ్లాకు జనసంబంధ శాఖాధికారి శ్రీ మురాల రాఘవయ్య వగదు, బట్టల పంపకం కార్యక్రమ నిర్వహణలో తోడ్పడిరి.

ఇప్పటికి మంగళగిరి సమితిలో 105బస్తాల బియ్యమును పంచిపెట్టారి. త్వరలో 40 బస్తాల జొన్నపిండి, 60 బస్తాల గోధుమ, బట్టలు పంపకం చేయబడనున్నవి.

ఎ. ఐ. సి. సి. మాధురం

బెంగుళూరు, జూలై 13: ఇక్కడ నాలుగురోజులపాటు జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశం తీయతీయగాగడిచి పోయింది. జింజర్ గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రాకు కల్గిన అనుభూతి ఇది.

మధురమైన కాంగ్రెస్‌అధ్యక్షుడు, అంతటికంటె మధురమైన ప్రధాన మంత్రి ఇక్కడ వున్నారు. వీటన్నింటిని మించి బెంగుళూరు నగర వాతావరణం ఎల్లెడలా మధురత్వాన్ని విరజిమ్మింది. నిజంగా బెంగుళూరు నగరం మధురమైన నగరం. కాని ఎ. ఐ. సి. సి. లో జరిగిన కీచులాట ఈ తియ్యదనాన్ని కాస్తా హరించివేశాయి.

జక్కవరంలో గ్రంథాలయం

ఆకివీడు, జూలై 13: ఆకివీడు పంచాయతీ సమితికి చెందిన జక్కవరం గ్రామంలో సుమారు 14 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన పెద్దనామాత్య గ్రంథాలయానికి పి.సి.సి. సభ్యులు శ్రీ గోతరాజు రంగరాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన సభకు సమితి అధ్యక్షులు శ్రీ పి.వి.యల్. తిమ్మరాజు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు డాక్టర్ కె. సుబ్బరాజు, జి. రంగరాజు, జి. సీతారామరాజు గ్రంథాలయం పెద నాపరిత్య పేర నిర్మించినందుకు అభినందించిరి. గ్రామ సర్పంచ్ శ్రీ సంద్యాల పెదనుబ్బరాజు వందన సమర్పణచేశారు.

బందరులో రచయితలకు సన్మానం

బందరు, జూలై 13: రచయిత ఆదివిష్ణు శ్రీ చెరువు సత్యనారాయణలకు తెలుగుదర్బారు ఆధ్వర్యములో సన్మానం జరిగింది.

శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ఎం.ఎల్.సి. అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ మల్లాది సూరిశాస్త్రి, సనకా గోవిందరావు, డి. దేవదాసు ప్రసంగించారు.

ప్రారంభంలో దర్బారు అధ్యక్షులు శ్రీ నాలి శీతారామారావు స్వాగతం పలికారు. సన్మానితులకు నూతన వస్త్రాలు సమర్పించారు.

శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి ఆశీస్సులు పలికారు. (స్వ.వి.)

వెలగల దానిరెడ్డి మృతికి సంతాపం

తాడేపల్లిగూడెం, జూలై 13: శారదా గ్రంథాలయములో తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమై శ్రీ వెలగల దానిరెడ్డి మృతికి సానుభూతి సంతాప సభ జరిపారు. సభకు శాసనసభ్యులు, సిహెచ్. మూర్తిరాజు అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెస్ సభ్యులుగను, జిల్లా వారి జనసేవకసంఘ ప్రదానకార్యదర్శిగను, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుగను, పట్టణ వర్తక సంఘ ఉపాధ్యక్షులుగను, శ్రీ రెడ్డి నిరాడంబర సేవ చేయుచు, అకాలమరణానికి గురి అగు నందుకు సభవారు గాఢ సంతాపమును తెలుపుచూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుచూ తీర్మానించారు.

శ్రీ మూర్తిరాజు మాట్లాడుచు వారి జ్ఞాపకార్థము మునిసిపాలిటీవారు నిర్మించుచున్న టౌన్ హాల్‌కి ఆయన పేరు పెట్టుట సముచితమనియు పేర్కొన్నారు

శ్రీ రెడ్డి గుణగణాలను ప్రశంసిస్తూ శాసనమండలి సభ్యులు శ్రీ టి. వీరభద్రరావు జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ తాడేపల్లి ముసలయ్య శ్రీ వేమూరి గోపాలకృష్ణారావు వర్తినీడి బాలకృష్ణ ప్రసంగించారు. పట్టణ వర్తకసంఘంవారు, సంఘఅధ్యక్షులు శ్రీ ఈలి ఆంజనేయులు అధ్యక్షతను సమావేశము జరిపి శ్రీ రెడ్డి మృతికి సంతాప తీర్మానాన్ని ఆమోదించిరి.

———:o:———

శ్రీ అరిపిరాల పాండిత్య విశేషం

సన్మాన సభలో ప్రశంస

విజయ వాడ, జూలై 13: సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, 'లక్ష్య లక్షణ' సంగీత గ్రంథకర్తలు, జాతీయ అవార్డు పరిగ్రహిత శ్రీ అరిపిరాల సత్యనారాయణ మూర్తికి యు టి ఎల రైసుమిల్లర్స్ హాలులో శ్రీ త్యాగరాజ సంగీత కళాసమితి ఆధ్వర్యాన ఘనమైన సన్మానం జరిగింది

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. కోర్లమార్కెటింగ్ అధికారి డా. టి. రామారావు ఈ సన్మాన సభను ప్రారంభించారు.

శ్రీ త్యాగరాజ సంగీత కళాసమితి కార్యదర్శి శ్రీ పి. పాండురంగారావు స్వాగతం పలికి వచనాలు పలికి శ్రీ సత్యనారాయణమూర్తికి సన్మానపత్రం సమర్పించారు. కాశ్మీరు దుశ్శాలువతో సత్కరించి రు. 300 లు బహూకరించారు.

సమితి అధ్యక్షులు శ్రీ గుండ కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు డా. ఎస్. నరసింహారావు పుష్పమాలలు సమర్పించి శ్రీ సత్యనారాయణమూర్తి పాండిత్య విశేషాలను ప్రశంసించారు. తమ వ్యక్తిగత కానుకను సమర్పించారు.

శ్రీయుతులు ప్రభాకరరావు, డా. రామారావు ప్రసంగిస్తూ శ్రీ సత్యనారాయణమూర్తిగారి పాండిత్య ప్రతిభను ప్రశంసించి అట్టివారిని సన్మానిస్తున్నందుకు త్యాగరాజ సంగీత కళాసమితిని అభినందించారు. ఇతరులెవరో సన్మానిస్తేగాని మనవారిని మనం సాధారణంగా సన్మానించని మనస్తత్వం ఆంధ్రులది అని వివరించి శ్రీ త్యాగరాజ సంగీత కళా సమితి కొద్దికాలం క్రిందటే స్థాపించబడినా ఇంతటి సత్కార్యాలు చేయగలగటం వారి కార్యదక్షతకు నిదర్శనం అన్నారు.

శ్రీ సత్యనారాయణమూర్తి రమకు జరిగిన సన్మానానికి తగు రీతిగా కృతజ్ఞతా వచనాలు పలికారు.

అనంతరం శ్రీ అరిపిరాల సత్యనారాయణమూర్తి వీణలు (స్వో కచ్చేరి జరిగింది. శ్రీమతి ఎస్. పద్మావతి సహకారంగా వీణలు వాయించారు. శ్రీ కె. హనుమంతరావు మ

రాజ్యాంగవిచ్ఛిన్న ప్రయత్నాల నిరోధం

దేశీయాంగమంత్రి చవాన్ విశ్వాసం

బెంగుళూరు, జూలై 13: రాజ్యాంగ రీత్యా అధికారంలోనికి వచ్చి రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయగల మంటూ ప్రకటించిన వారి వలన ఏర్పడిన సవాలును తేలికగా ఎదుర్కొనవచ్చునని దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ యిచ్చట తెలియజేశారు.

స్థానిక న్యాయవాదుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, రాజ్యాంగ విచ్ఛిత్తికి ప్రయత్నం చేసే వారిని ఎదుర్కొనటం కష్టమని తాము నిరాశ పడటం లేదని అన్నారు.

సమాజంలో మార్పులు తీసుకురావటానికి రాజ్యాంగం ఒక సాధనం. సమాజం సక్రమ పద్ధతిలో పురోగమించటానికి న్యాయవాదులు భక్షి చేయాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

సామాజికంగా, ఆర్థికంగా, భాషాపరంగాను అంతా అనేక రకాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి భారత రాజ్యాంగం దోహదకారి అవుతున్నది. సమైక్యతను, మత సామరస్యాన్ని సాధించటానికి రాజ్యాంగం సహాయం చేస్తున్నది అని శ్రీ చవాన్ అన్నారు.

న్యాయ విభాగం బాధ్యత గురించి శ్రీ చవాన్ ప్రస్తావించి, ప్రజాస్వామ్యానికి యిది మూల స్థంభం కాబట్టి న్యాయశాఖ బలంగాను, ఉత్తమంగాను వుండాలని అన్నారు.

——:o:——

రింగ్‌రోడ్డుమీదుగా భారీ వాహనాల తరలింపు అవసరం

విజయవాడ, జూలై 13 : విజయవాడలో రోజు రోజుకూ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల మూలంగా లారీలు, భారీ వాహనాలు పట్టణంలోనుండి కాకుండా వెలువని రింగ్‌రోడ్డుపై పోవునట్లు ఏర్పాటు చేయవలసిందిగా విజయవాడ పట్టణ జనసంఘం కమిటీ శ్రీ కమ్మ భరతశాస్త్రి అధ్యక్షతన సమావేశమై కోరుతూ తీర్మానించింది.

ప్రస్తుతం దోషభూయిష్ఠంగా వున్న ట్రాఫిక్ పరిస్థితులను మెరుగుపరిచేందుకు వెంటనే లారీ పోవర్లను, వ్యాపారస్తులను, ప్రతినిధులను సమావేశపరిచి సూతన ట్రాఫిక్ విధానం రూపొందించి అచ్చితంగా అమలు జరపవలసిందిగా జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు, రోడ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరుగార్లను కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

——:o:——

గుంటూరు మునిసిపల్ సిబ్బంది సాంస్కృతిక సంఘం

గుంటూరు, జూలై 13 : స్థానిక పురపాలక సంఘం సిబ్బంది కల్చరల్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో 1969—70 సంవత్సరానికి దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావు (అధ్యక్షుడు) జి. రామచంద్రరావు (ఉపాధ్యక్షుడు) ఎం. భరతమూర్తి (ప్రధాన కార్యదర్శి) ఎం. కె. విశ్వనాథం (సంయుక్త కార్యదర్శి) ఎం. సత్యనారాయణ (కోశాధికారి) ఎన్. పూర్ణచంద్రరావు, ఎస్. ఎ. ఖాదర్, వి.నారాయణస్వామి, ఎల్. లక్ష్మీనారాయణ, పి.సుబ్బారావు, కె. సి హెచ్. ఎల్. నరసింహమూర్తి (కార్యవర్గ సభ్యులు).

——:o:——

శంఖవరంలో మంచినీటి సరఫరా

పెద్దాపురం, జూలై 13 శంఖవరంగ్రామంలో రక్షితమంచినీటి సరఫరా పథకాన్ని అమలు జరిపేందుకు, పంపుల ద్వారా గృహాలకు నీటిని అందించే పథకానికి, పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పర్వత వెంకట నరసింహారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

మొత్తం రు. 55,000 ఖర్చు కాగల ఈ పథకానికి, ప్రజలు 15 వేల రూపాయలు విరాళంగా ఇవ్వగా, క్షామనివారణ నిధినుంచి, పెద్దాపురం ఆర్. డి. ఒ. శ్రీ టి. నారాయణ రెడ్డి, 40 వేల రూపాయలు గ్రాంటు మంజూరు చేశారు.

ఈ పథకంవల్ల శంఖవరంలోని ఏడువేల మంది జనాభాకు నీటి వసతి లభిస్తుంది.

సిరిపురంలో

శంఖవరం సమితికి చెందిన సిరిపురం గ్రామంలోని 3 వేల జనాభాకు నీటిని అందించగల మంచినీటి సరఫరా పథకానికి, ఆ గ్రామ సర్పంచ్ శ్రీఅనేకుల చల్లారావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకానికి 6 వేల రూపాయలను ప్రజలు, పంచాయితీ విరాళం ఇవ్వగా, 5 వేల రూపాయలను క్షామ నివారణనిధి నుంచి కలెక్టర్ మంజూరు చేశారు.

——:o:——

విజయవాడలో రామాలయానికి ట్రస్టీలఎన్నిక

విజయవాడ, జూలై 13: విజయవాడ 1వ టవునులోని అంగడాలవారి వీధిలోగల రామాలయానికి శ్రీ మాకల రామారావు చేవిటింగ్ ట్రస్టీగాను శ్రీయుతులు పెద్ది రంగారావు, వింతాడ కాశీపడ, ఘంటసాల పాణిక్యాలరావు, అన్నదారపు శివప్రసాద్‌రావు, మాటూరి కోటి రత్నం, చెమ్మూరు కనకయ్య ట్రస్టీలుగా ఎన్నికయ్యారు.

కిడపజిల్లాలో 6 జూనియర్ కాలేజీలు

మంజూరు కావచ్చని జిల్లా కలెక్టరు వెల్లడి

కడప, జూలై 13 : కడపజిల్లాకు ఆరు జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తూ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీచేయవచ్చునని జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెల్పారు.

కళాశాల ఏర్పాటుకు విరాళాలు ఇవ్వవలసిందన్న విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రజలు మరుక్షణం ముందుకు వచ్చారు.

రాజంపేట తాలూకా కోడూరు వాస్తవ్యులు కూడా తమ గ్రామంలో ఒక జూనియర్ కళాశాల పెట్టవలసిందిగా అర్థించారనీ, ఒకలక్ష రూపాయలు డిపాజిట్ చేయడానికిగాను అంగీకరించారనీ కలెక్టరు చెప్పారు. ఈ విషయం పరిశీలనలో ఉన్నదని కూడా ఆయన అన్నారు.

రాయలసీమ మహాసభ కార్యవర్గం విజ్ఞప్తి

రాయలసీమ మహాసభ కార్యవర్గం ఇటీవల ఇక్కడ సమావేశమై, జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రజలు డబ్బు, భూమి విరాళంగా ఇవ్వాలన్న షరతును రద్దు చేయవలసిందనీ, ఈ ప్రాంతం నిరంతరం క్షామానికి లోనవుతూండటం దృష్ట్యా ఇట్టి చర్య అవసరమనీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సందర్భంలో గవర్నర్‌వద్దకూ, విద్యాశాఖ కార్యదర్శి వద్దకు రాయబారం వెళ్లేందుకు రాయలసీమ మహాసభ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి కార్యవర్గం అధికారమిచ్చింది

ప్రధానికి పోలీసు అధికారి సామర్థ్యం

బెంగుళూరు, జూలై 13: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి పోలీసుకు ఉండవలసిన సామర్థ్యమంతా ఉన్నది.

ఈ విషయం ఆమెకు చాలా కాలం క్రితం (స్వాతంత్ర్యం వచ్చాక) గాంధిజీ ఆమెకు చెప్పారు. అంటే ఇంతకాలం ఆమె ఆ మాటను రహస్యంగా ఉంచారు.

శ్రీమతి గాంధి ఈ రహస్యాన్ని మొన్న ఇక్కడ బయట పెడుతూ స్వాతంత్ర్యానికి పూర్వపు కాలంలో తాను పోలీసుగా ఉండవలసిందని గాంధిజీ అన్నారని చెప్పారు. తమ తండ్రిగారు వెళ్లిన చోట్లన్ జనసమూహాలను అదుపు చేయవలసిన బాధ్యతను శ్రీమతి గాంధి నిర్వహించడమే అందుకు కారణం. అప్పట్లో పోలీసుల పహారాయం లభించేది కాదు. శ్రీమతి గాంధికి ఈ సామర్థ్యం ఉండటం వల్లనే ఢిల్లీలో కొట్లాటలు, దోపిళ్లు జరిగినప్పుడు శాంతిని పునరుద్ధరించే బాధ్యతను గాంధిజీ ఆమెకు అప్పగించారు.

రు. 29 లక్షల ఖర్చుతో ఇక్కడ నిర్మించబడిన పోలీసు వసతి గృహాలకు ప్రధానమంత్రి మొన్న మధ్యాహ్నం ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ కేవలం శాంతిభద్రతలను కాపాడటమే తమ విధి అని పోలీసులు భావించరాదనీ, ప్రజలు ఎదుర్కొనే వివిధ సమస్యలను పరిష్కరించడంలో వారు తోడ్పడాలనీ అన్నారు.

యువజనులకు, పోలీసులకు మధ్య పెచ్చుమీరుతున్న ఉద్రిక్తత తగ్గాలనీ, పరస్పరం గౌరవించుకొనడంద్వారా ఇది సాధ్యమనీ ఆమె అన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ హెూసాలీ స్వాగతోపన్యాసం చేస్తూ కేంద్ర గృహ నిర్మాణ పథకం క్రింద ఈ గృహాలు నిర్మించబడ్డాయని తెల్పారు.

ప్రధానమంత్రి సహాయ నిధికి ఆయన రు. 25 వేలకు ఒక చెక్కును సమర్పించారు.

పాకిస్తాన్‌కు 100 టాంకుల సరఫరా

అమెరికా చర్యపై న్యూయార్క్ టైమ్స్ పత్రిక నిశిత విమర్శ

న్యూయార్క్, జూలై 13: అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్‌కు 100 పాటన్ టాంకుల సరఫరా చేయాలని అమెరికా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని న్యూయార్క్ టైమ్స్ పత్రిక నిశితంగా విమర్శిస్తూ యీ చర్యవల్ల భారత ఉపఖండంలో ఆయుధాల పోటీని రెచ్చగొట్టినట్లు కాగలదని హెచ్చరించింది.

"పాకిస్తాన్‌కు టాంకులు సరఫరా చేయరాదు" అన్న శీర్షికతో యీ పెద్ద పత్రిక ఒక సంపాదకీయం వ్రాస్తూ, అమెరికా స్థావరాలను పాకిస్తాన్ ఖాళీ చేయించనప్పటికీ, పాకిస్తాన్ యిప్పుడు రష్యాతోనూ, చైనాతోనూ తనసంబంధాలను మెరుగుపరచుకొన్నప్పటికీ అమెరికా ప్రభుత్వం 100 టాంకులను సరఫరా చేస్తున్నదని విమర్శించింది.

పాకిస్తాన్‌కు ఆయుధాలను యిప్పుడన్నదే సరఫరా చేసే అభిప్రాయం అమెరికాకు లేదని విదేశాంగమంత్రి శ్రీ రోజర్స్ యిటీవల ఢిల్లీలో భారతీయ నాయకులకు పోలికచెప్పినప్పటికీ ఈ టాంకులసరఫరాకు అమెరికా ఒడిగట్టింది.

పోయిన సంవత్సరం సెనెటర్ మైక్ గట్టిగా ప్రతిఘటించడంవలన నార్వే, జర్మనీ, ఇటలీద్వారా పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరాచేయాలన్న జాన్సన్ ప్రభుత్వం విఫలమయింది. అయితే సైనిక శాఖలోను, విదేశాంగశాఖలోను వున్నవారికుబడిగల వ్యక్తులు యీ ప్రయత్నాన్ని కొనసాగిస్తూనేవున్నారు.

ఇప్పుడు పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలను ఎందుకు సరఫరా చేస్తున్నదో అర్థం కావటంలేదు. అమెరికా సరఫరా చేసిన టాంకులు రష్యాపైగాని, చైనాపైగాని ఉపయోగపడవు. అని భారతదేశాన్ని బెదిరించటానికి వుపయోగిస్తాయి. దీనివలన ఉపఖండంలో ఆయుధాల పోటీ పెరుగుతుంది ఈ పోటీ భారతదేశానికిగాని పాకిస్తాన్‌కుగాని శ్రేయస్కరం కాదు అని ఆ పత్రిక విమర్శించింది.

జనసమూహ పరిశీలన విచారణ సంఘం

నియామకానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, జూలై 13: పశ్చిమబెంగాల్‌లో 2 లక్షల మంది కార్మికులు గల జనసమూహ పరిశీలనకు చెందిన వివిధ అంశాలపై విచారణ జరుపటానికి ఒక సంఘాన్ని నియమించటానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఇటువంటి సంఘాన్ని నియమించాలనే ప్రతిపాదనపై నిన్న ముఖ్యమంత్రి, ముగ్గురు మంత్రులు, వాలుగు కార్మిక సంఘాల ప్రతినిధులు చర్చలు జరిపారు.

కార్మికులకు హెచ్చు జీతాలు, ఎక్కువ సౌకర్యాలు వుండాలన్న కోరికను యిటీవల జనసమూహ పరిశీలనకు తిరస్కరించినందున యీ సంఘం ఏర్పాటు అవసరమైనదని అధికార ప్రతినిధి నిన్న తెలియజేశారు.

జనసమూహ ఉత్పత్తి, వస్తువుల తయారీ దగ్గరనుండి అన్ని అంశాలపైనను యీ సంఘం విచారణ జరుపుతుంది. వ్యవసాయ పరిశ్రమల మంత్రులతో సంప్రదించి కార్మిక శాఖ మంత్రి యీ సంఘం విచారణ అంశాలను తయారుచేస్తారని ఆ ప్రతినిధి చెప్పారు.

సమ్మెకు మంత్రుల మద్దతు

ఆగస్టు నాలుగునుండి సమ్మె చేయాలన్న జనసమూహ కార్మికుల నిర్ణయాన్ని రాష్ట్ర ఫ్రంట్ మంత్రులు బలపరుస్తున్నారని ఆ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

మొన్నటి చర్చలలో కార్మిక సంఘాల తరపున శ్రీ కాళీముఖర్జి (ఎ. ఎన్. టి. యు. సి.) శ్రీ ఇంద్రజిత్‌గుప్త (ఎం. పి. ఎ. ఐ. టి. యు. సి.) శ్రీ ఫణిఘోష్ (హెచ్. ఎం. ఎస్.) శ్రీ జోతిన్‌చక్రవర్తి (యు. టి. యు. సి.) పాల్గొన్నారు.

——:o:——

బ్యాంకుల జాతీయీకరణ అత్యవసరం

యంగ్ టర్క్‌ల విజ్ఞప్తి

బెంగుళూరు, జూలై 13 : ఆర్థిక విధానంపై కాంగ్రెస్ కార్యవర్గం చేసే తీర్మానంలో బ్యాంకులు, ప్రధానమైన పెట్టుబడి సంస్థల జాతీయీకరణ అచ్చితంగా చేర్చబడాలని అఖిల భారత కాంగ్రెస్ సంఘంలోని యంగ్‌టర్క్‌లు కోరుతున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు, ప్రధానికి వారాక వినతి పంపుతూ, శీఘ్రమైన ఆర్థికాభివృద్ధి, నిరుద్యోగ సమస్య పరిష్కారం, ఆర్థిక అధికార కేంద్రీకరణ నిరోధం సాధించడానికి బ్యాంకుల జాతీయీకరణ ఒక్కటే మార్గమని వారు తెలియజేశారు. బ్యాంకులను జాతీయం చేయకుండా గుత్తాధిపత్యాల అదుపునకు చేసే చట్టం శక్తివంతంగా వుండదని వారు పేర్కొన్నారు.

ఈ వినతిపత్రంపై వివిధ రాష్ట్రాలకు చెందిన 125 మంది సంతకాలు చేశారు. శ్రీయులులు భగవత్‌జా లజాద్, వి. సి.శుక్లా, మోహన్ ధారియా, సి. ఎం. స్టీఫెన్, చంద్రశేఖర్, చంద్రజిత్ యాదవ్ మొదలైనవారు అందులో వున్నారు. యు. ఎస్. ఐ

చట్టాల వ్యాఖ్యానంలో జాగరూకత

న్యాయవేత్తలకు చవాన్ ఉద్బోధ

బెంగుళూరు, జూలై 13 : న్యాయవేత్తలు సమాజంలో ఎవరికీ అన్యాయం జరగని రీతిన చట్టానికి వ్యాఖ్యానం చేయడం అవసరమని దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ మొన్న ఇక్కడ నొక్కి చెప్పారు.

మైసూరు రాష్ట్ర న్యాయవాదుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, దేశం ఈనాడు రాజకీయ, ఆర్థిక సవాళ్లను, మతతత్వం, భాషాభిమానాల సవాళ్లను ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు.

చట్టంద్వారా ఈసవాళ్లన్నింటినీ ఎదుర్కొనవలసి ఉన్నదని, ఈ విషయంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు నిష్పాక్షికమైన పాత్ర నిర్వహించవలసినదని ఆయన చెప్పారు.

రాష్ట్ర హైకోర్టుకు కొత్త భవనం కావాలని సంఘం అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తి విషయంపై రాష్ట్రప్రభుత్వంతో మాట్లాడతానని ఆయన అంగీకరించారు.

యు.ఎన్.ఐ.

——:o:——

ముగ్గురు దోపిడి దొంగల వధ

మధ్యప్రదేశ్ పోలీసులచర్య

గ్వాలియర్, జూలై 13 : మొరెనాజిల్లా సార్‌బాద్ పోలీసు స్టేషనుకు చెందిన కిలోపురకు సమీపాన మధ్యప్రదేశ్ పోలీసులతో జరిగిన పోరాటంలో నాథూసింగ్ ముటాకు చెందిన తహసిల్దార్‌సింగ్ లోధా, ఉదల్‌సింగ్ (రాహ్మిన్ అనే యిద్దరు దోపిడి దొంగలు కాల్పులకు గురయి మరణించారని యిక్కడకు చేరిన అధికార వర్తమానాన్నుసరించి తెలుస్తున్నది. పోలీసులకు రెండు తుపాకులు లభించాయి. ముటాలోని మిగతా వారు అడవిలోకి పారిపోయారు.

భిండ్ జిల్లాలో జరిగిన మరొక పోరులో రామేశ్వర్‌లోధా అనే ఒక దోపిడి దొంగను పోలీసులు చంపివేశారు. ఒక తుపాకి స్వాధీనపరచుకున్నారు.

కేరళ ఐక్యసంఘటనలో సంక్షోభం: మార్క్సిస్టులే బాధ్యులు

మితవాదకమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం విమర్శ

(తిరువేంద్రం, జూలై 13 :

కేరళలో ఐక్యసంఘటనలోను ఐక్యసంఘటన ప్రభుత్వంలోను ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభానికి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీదే బాధ్యత అని మితవాద కమ్యూనిస్టుపార్టీ ఆరోపించింది.

మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం కేరళ పరిస్థితిపై ఆమోదించిన ఒక ప్రకటనలో, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీదర్పాలతో సంకుచితమైన పార్టీ ప్రయోజనాల విధానాన్ని ఒంటెత్తు పోకడలను అవలంబిస్తున్నదని విమర్శించింది.

ఆ ప్రకటన ఇంకా ఇలా పేర్కొన్నది : మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటన, లేక ఐక్యసంఘటన ప్రభుత్వం మనుగడకు, పటిష్టతకు తన బలాన్ని ఉపయోగించడానికి బదులు ఐక్యసంఘటనలో ఇతర పక్షాలను బలహీనం చేయడానికి, మార్క్సిస్టు పార్టీ ఆధిపత్యంలో ఇతర పార్టీలు కలవన్న దోరణిలో మిశ్రమ మంత్రివర్గం కొనసాగేటు చేయడానికి ప్రయత్నిస్తున్నది. పెద్ద పార్టీ అధికారం చలాయించేతత్వం తోటిపార్టీలపట్ల తిరస్కార భావం, వారిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం, వారి శాఖల్లో జోక్యం చేసుకోవడం మార్క్సిస్టు పార్టీ నాయకత్వం ప్రవర్తన నిదుమాలగా కనిపిస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ ఐక్యసంఘటనలోని ఇతర పార్టీలు చేయి చేయి కలిపి పరిస్థితిని సరిదిద్దడానికి సమైక్యంగా కృషి చేయాలని కోరింది

సమస్యల పరిష్కారానికిగాను ఐక్యసంఘటనలోని అన్ని పార్టీల మధ్య స్నూహపూర్వమైన అంగీకారం కనుగొనడానికి తాజా కృషిని తమ కేరళ బ్రాంచ్ సాగిస్తున్నారని ఈ కృషి విజయవంతం కాగలదనీ కేంద్ర కార్యవర్గం ఆశిస్తున్నదని ఆ ప్రకటన తెలిపింది.

శ్రీ భూపేశ్‌గుప్తా, శ్రీ సి. అచ్యుతమీనన్ ఎం.పి. లు శ్రీ ఎస్. కుమారన్ కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పోజరైన పత్రికాగోష్ఠిలో నిన్న సాయంకాలం పై ప్రకటన విడుదల చేశారు.

విలేఖరులు ప్రశ్నలకు శ్రీ అచ్యుతమీనన్ సమాధానమిస్తూ సంక్షోభం పరిష్కారానికి ప్రతిపాదనలు గురించి ఐక్యసంఘటనలోని ఇతర పక్షాలకు తమ పార్టీ సూచించగలదని, ధైర్యపాక్షిక చర్చల ద్వారా ఉమ్మడిగా ఆమోదమైన ప్రతిపాదనలు కనుగొనడం అనంతరం స్వంత ప్రతిపాదనలు రూపొందించి ఐక్యసంఘటనలోని భాగస్వామ్య పక్షాల ముందు ఉంచగలదని అన్నారు.

మంత్రివర్గంలో పి పార్టీ కొనసాగుతుందా అని ప్రశ్నించగా, మేము మంత్రివర్గంలో కొనసాగుతూ ఉండడంవల్లనే దానిలో కొనసాగగలమన్న మా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నదన్నారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించిన 13 కోర్కెలలో ఏ ఒక్క అంశమైనా ప్రభుత్వంచే అమలు జరుపబడిందా ? అని ప్రశ్నించగా, పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారము ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆదేశంలో గల పత్రికాలయములు, ప్రభుత్వరంగం సంస్థలలోని పదవులలో నియామకం సమస్యను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశంలోకి తెచ్చే కేంద్ర విషయమై కొన్ని చర్యలు తీసుకున్నారన్నారు. మితవాద కమ్యూనిస్టుపార్టీ మంత్రులు నిర్వహించే శాఖలలో మార్క్సిస్టు మంత్రులు జోక్యం చేసుకున్న ఒకటి, రెండు సంఘటనల విషయంలో కూడా చర్యలు తీసుకొనబడిన వన్నారు.

ఐక్య సంఘటనలో తమ వైఖరిని గురించి పునః పరిశీలన జరుపవలసి ఉంటుందని మితవాద కమ్యూనిస్టుపార్టీ చేసిన బెదరింపు దృష్ట్యా ఆ పార్టీతో చర్చలు సాధ్యం కావని ముఖ్యమంత్రి ఇదివరకే చేసిన ప్రకటనను ఒక విలేఖరి ప్రస్తావించగా, శ్రీ భూపేశ్ గుప్తా మాట్లాడుతూ మిశ్రమ మంత్రివర్గంలోని ముఖ్యమంత్రి అలాంటి ప్రకటన చేయడం విజ్ఞత కాదన్నారు.

——:o:——

కోసి పడవ ప్రమాదంలో 80 మంది వరకు గల్లంతు

గోఘార్డిహా (బిహార్) జూలై 13—కోసి నదిలో 9 వతేదీన జరిగిన పడవమునక ప్రమాదంలో 70, 80 మంది దాకా మరణించి ఉంటారని ఒక ప్రత్యక్షసాక్షి కథనాన్నుసరించి తెలుస్తున్నది.

ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ జోగీంద్ర నారాయణసింగ్ ప్రమాద దృశ్యం చూచారు. 26 మందిని రక్షించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

నిర్మాలిటువుస్ అవుట్‌పోస్టు పోలీసు హవల్దారు నపోయు కార్యక్రమాలు చురుకుగా సాగించారు. ఒడుకు తాడుకువచ్చిన కొందరు దిశమొలతో వచ్చారు. ఘాట్ వద్దగల ప్రజలు వారికి వస్త్రాలు యిచ్చారు.

పడవ గల ఘాట్ కంట్రాక్టరును అతని సిబ్బంది యిద్దరిని పోలీసు టాకాకు తీసుకు వెళ్లారు.

పట్టణగృహనిర్మాణ పథకాలు

బందరులో కేంద్ర సహాయమంత్రి వివరణ

బందరు, జూలై 13: గృహనిర్మాణ పథకాలను పురపాలక సంఘాలు చేపట్టవలసిన అవ్యయతను కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి శ్రీ టి. ఎస్. మూర్తి యిక్కడ వివరించారు. శ్రామిక వాడలకు యిచ్చిన గ్రాంటును వేరుగా ఉంచి దానిని అందుకోసమే వినియోగించాలని కూడా కోరారు.

పట్టణ పురపాలక సంఘం వారు మంత్రికి పౌరసన్మానం చేశారు. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు సన్మాన పత్రం చదివారు.

మురుగు నీటిపారుదల, త్రాగు అభివృద్ధి, మంచినీటిపథకంలకుగానూ రాష్ట్ర ప్రభుత్వాన్ని రూ. 9 లక్షల గ్రాంటు కోసం కోరారు. అందుకు లోప్రభావలసిందిగా సన్మానపత్రంలో మంత్రిని కోరారు. శక్తివంచన లేకుండా కేంద్రంలో సహాయం చేయగలమని మంత్రి అన్నారు. పట్టణాన్ని పరిశ్రమికంగా అభివృద్ధి చేయాలన్నారు.

ఉపాధ్యక్షులు శ్రీ టి. శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

విద్యుత్ సంస్థ ఎన్నికలు

ప్రథమ వార్షికోత్సవం

విజయవాడ, జూలై 13: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, విజయవాడకు 1969—70 సంవత్సరానికి శ్రీయుతులు ఆర్. సాంబయ్య గౌరవాధ్యక్షులు, టి.వి. రమణారావు అధ్యక్షులు, జి. పానకాలరావు, పి. లింగయ్య ఉపాధ్యక్షులు, ఎస్. గిరేశ్వరరావు కార్యదర్శి, ఎస్. రామారావు, యం. రాజారత్నం సంయుక్త కార్యదర్శులు ఎల్. సుబ్బయ్య కోశాధికారి, టి. విశ్వనాథం కూడా సెంట్రల్ కమిటీకి ఎన్నికైనారు.

మూపరింటెండెంటు ఆఫీసర్ కార్యాలయంలో సంఘ ప్రథమ వార్షికోత్సవం జరిగిన సందర్భంలో ఈ ఎన్నికలు నిర్వహింపబడ్డాయి.

నిష్పక్షపాతపూర్వకంగా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసరావు ఈ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించారు. పశ్చిమకృష్ణా ఎస్.జి.ఓ.సంఘం అధ్యక్షులు శ్రీ టి.వి. రమణయ్య ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ టి. పిచ్చయ్య వందనసమర్పణచేశారు.

విజయవాడలో పూరగుడిసెల ఏరివేత

రోటరీక్లబ్, వ్యవసాయశాఖ సంయుక్త కృషి

విజయవాడ, జూలై 13: విజయవాడ పట్టణంలో ఇళ్లలో కూరగాయలు పెంచడానికి ఈ వర్షాకాలంలో రోటరీ క్లబ్, వ్యవసాయశాఖవారు సంయుక్తంగా కృషి చేయుచున్నారు.

విజయవాడపట్టణంలో 300 ఇళ్లకు ఈ పథకం అమలు జరుగుతుంది. ఈ పథకం ప్రకారం ఒక్కొక్క ఇంట్లో 100 చదరపు గజాలు సరిపోయే విత్తనాలు వ్యవసాయశాఖ వారిచే ఉచితంగా సరఫరా చేయబడుతాయి.

కూరమొక్కలను నీటిపారుదలముండివ్యాధులు నుండి రక్షించేదుమందూ ఉచితంగా సరఫరా అవుతాయి. రోజులనిన పరుపులు మాత్రం ఖరీదుకు కొనుక్కోవాల్సి వస్తుంది. పట్టణాభివృద్ధి కార్పొరేషన్ అసిస్టెంటుగా వారు పనిచేస్తున్నారని రోటరీ క్లబ్ అధ్యక్షులు డా. వి. ఎస్. కులకర్ణి తెలియజేస్తున్నారు.

అమెరికాతో సంబంధాలు

గ్రోమికో ప్రసంగం పట్ల రోజర్స్ హర్షం

వాషింగ్టన్, జూలై 13 : సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో 11న మాస్కోలో చేసిన ప్రకటన అమెరికాతో సంబంధాల విషయంలో అనుకూల వైఖరిలో వున్నట్టు కనపడుతున్నదని అమెరికా విదేశాంగమంత్రి విలియం రోజర్స్ మొన్న వ్యాఖ్యానించారు.

సంఘర్షణ యుగంనుంచి సంప్రతింపుల యుగంలోకి మనం పయనిస్తున్నామని అధ్యక్షుడు నిక్సన్ చేసిన వ్యాఖ్యానాన్ని గ్రోమికో అంగీకరించడంపట్ల రోజర్ తన హర్షాన్ని ఒక ప్రకటనలో వెలిబుచ్చారు.

శాంతిపరిరక్షణ ప్రశ్న తలెత్తినప్పుడు రష్యా, అమెరికాల ఉమ్మడి పరిష్కార భాషను కనుగొనగలమని గ్రోమికో చేసిన ప్రకటనను రోజర్స్ ఉటంకించారు.

గ్రోమికో ప్రసంగంలో యుద్ధ పరికరాలు ఆయుధాలు వాటి ఉత్పత్తి నిరోధానికి సంబంధించిన చర్చలలో రష్యా పాలొగనలదని చేసిన మార్పు అత్యంత గణనీయమైనదిగా అమెరికా విదేశాంగశాఖ అధికారులు భావిస్తున్నారు.

గ్రోమికో ప్రసంగంలో మొత్తం మీద స్నేహపూర్వాభావాలు ధ్వనించడంవల్ల వారు హర్షం వెలిబుచ్చారు. ఎచ్చెనలో శ్రీ నిక్సన్ రుమేనియాలో పర్యటించనున్నామని చేసిన ప్రకటన ప్రమాదభరితమే అయినా, సర్వత్రా తాన్నే ఇచ్చిందని పరిశీలకులు అనుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ శ్రీ గ్రోమికో ప్రసంగంవల్ల స్పష్టమవుతున్న దేమిటంటే మాస్కో, వాషింగ్టన్‌తో సహకరించడానికి ఇచ్ఛగించుచున్నది.

జెనీవాలోగాని లేదా వియన్నాలోగాని ఈ నెలాఖరులోగా ప్రారంభం కానున్న ఆయుధాలను పరిమితం చేసుకోవాలన్న విషయంపై జరిగే చర్చలలో కూడా రష్యా తన ఆమోదాన్ని తెలపగలదని భావించబడుతున్నది.

రష్యా—అమెరికాల సంబంధాలలో ఇది చాలా ముఖ్యమైన విషయమని, దీనిపై నిర్ణయం గణనీయమైన ముందంజ కాగలదని అమెరికా నమ్ముతున్నట్లు రోజర్స్ పేర్కొన్నారు.

సోవియట్ స్థావరాల తనిఖీ వ్యవహారాన్ని ప్రస్తుతానికి వదులుకున్నట్టేనా అని ప్రశ్నించినప్పుడు విదేశాంగశాఖ ప్రతినిధి రాబర్ట్ మక్‌లోస్కీ సమాధానమిస్తూ ఈ విషయంపై అమెరికన్ అధికారులు బ్రసెల్స్‌లోని నాటో ప్రతినిధులతో ఈ వారంలో చర్చించి వున్నారని, అయితే నిర్ణయం ఏమీ తీసుకొనబడ లేదని చెప్పారు.

1967లో కోసిగిన్—జాన్సన్‌లు సమావేశమైనారు. అంతకుపూర్వం 1962 లో కెనెడీ—కృశ్చేవ్‌లు సమావేశమైనారు. కాని దరిమిలా అమెరికా అధ్యక్షు లెవరూ మాస్కో సందర్శించలేదు. త్వరలోనే అమెరికా—రష్యాల

తెలంగాణా సమస్యపై కేంద్రం వైఖరి

మితవాద కమ్యూనిస్టు పార్టీ విశితవిమర్శ

తిరుపతి, జూలై 13 : తెలంగాణా సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వం "అపసవ్యంగా వ్యవహరించిందం"టి భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ మొన్న విమర్శించింది. తక్షణం బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేయాలనీ, రాష్ట్ర శాసనసభను తాత్కాలికంగా రద్దుచేసి, రాష్ట్రపతి పాలన విధించాలని అది సూచించింది.

ఇద్దరేలను ఉపశమింపజేసి, అన్ని రాజకీయ పక్షాల, సాంస్కృతికసంస్థల ప్రతినిధుల రవుండు టేబుల్ సమావేశాన్నిఏర్పాటు చేయడం ద్వారా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకున

నెడుం జెళియన్ కరుణానిధి విభేదాలు

డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి పదవి పోటీపై పరస్పరం విమర్శలు

మద్రాసు, జూలై 13:

డి. ఎం. కె. పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ తప్పనివారి స్థితి సృష్టించినందుకు, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి, డి. ఎం. కె అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. నెడుం జెళియన్ నిన్న బహిరంగంగా విమర్శించుకున్నారు.

శ్రీ సి. ఎన్. అన్నాదురై మృతి కారణంగా పార్టీ కార్యదర్శి పదవికి ఎన్నిక అవసరమైంది. శ్రీ నెడుంజెళియన్ నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేయాలని ముఖ్యమంత్రి 'ఆకస్మాత్తుగా చేసిన నిర్ణయం', పట్ల 'ఆశ్చర్యం, విగ్రాంతి' వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ ఉండదని తాము ఆశించామని, కాని తమతో పోటీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకోవడం తమకు 'నిజంగా బాధ' కలిగించిందని ఆయన అన్నారు.

శ్రీ కరుణానిధి ఆయనను తమ మంత్రి వర్గంలో చేరవలసిందిగా తిరిగి ఆహ్వానిస్తూ, తాము ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడానికి పిలుగా పోటీనుంచి ఉపసంహరించుకోవలసిం దని ఆయనను కోరారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికకు ముందు పార్టీ నాయకులను సంప్రదించడం ఆచారమని, శ్రీ నెడుంజెళియన్ తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటించే ముందు నాయకులను సంప్రదించలేదని శ్రీ కరుణానిధి అన్నారు. గతంలో అభ్యర్థి ఎన్నిక విషయమై పార్టీ అగ్ర నాయకులు ప్రాథమిక చర్చలు జరిపి ఏకగ్రీవత్వం సాధించడం జరుగుతూ వుండేదని ఆయన వివరించారు.

శ్రీ నెడుంజెళియన్ విలేకరులతో మాట్లాడుతూ, ఒకరి పాత్రులను నాశనం చేయాలనిగాని, అక్రమించుకోవాలనిగాని తాము చెప్పినకు నిలవలేదని చెప్పారు. పార్టీ కార్యక్రమంకోసం చెప్పించడానికి తగిన విశ్రాంతి, అవకాశం తమకు ఉన్నవని, ప్రధాన కార్యదర్శి పదవికి తాము పోటీ చేయాలన్న తమ మిత్రులు 'వాంచ'కు అందుకే తాము అంగీకరించామని ఆయన వివరించారు.

పార్టీలో చిలికరాదాని కోరినందునే తాము ముఖ్యమంత్రి పదవికి పోటీ పడ్డప్పుడు శ్రీ కరుణానిధికి అనుకూలంగా పోటీనుంచి ఉపసంహరించుకున్నామని ఆయన చెప్పారు. అంతేగాక, పార్టీలోని సీనియర్ సభ్యులు పదవులనుంచి విరమించుకొని, పూర్తిగా పార్టీ కృషిలో నిమగ్నం కావాలని శ్రీ కరుణానిధిలో తేనందున పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి తమకు పోటీ వుండదని భావించామని ఆయన అన్నారు.

శ్రీ కరుణానిధి కీర్తిశేషులు శ్రీ అన్నాదురై ఎన్నడూ పార్టీ ప్రధాన కార్యదర్శి అధికారం అప్పగించలేదని శ్రీ నెడుంజెళియన్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. కాని శ్రీ అన్నాదురై వివిధ నాయకులకు కొన్ని పనులు అప్పగించేవారని, దాని అర్థం శ్రీ అణ్ణా తమ ప్రధాన కార్యదర్శి అధికారాన్ని బదిలీ చేశారనికాదని ఆయన వివరించారు.

గత రెండున్నర సంవత్సరాలుగా తాను పార్టీ కోశాధికారి పదవిలోనూ ప్రధాన కార్యదర్శి పదవి కూడా నిర్వహిస్తూ వచ్చామన శ్రీ కరుణానిధి మొన్న చెప్పారు.

శ్రీ అన్నాదురై మృతి అనంతరం కేంద్ర కార్యనిర్వాహక వర్గమే పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతను నిర్వహించేదని శ్రీ నెడుంజెళియన్ అన్నారు.

1955 నుంచి 1960 వరకు తాను పార్టీ ప్రధాన కార్యదర్శిగా వుండేవారమని ఆ తర్వాత శ్రీ అన్నాదురై ఆ పదవి స్వీకరించారని శ్రీ నెడుంజెళియన్ తెలిపారు. శ్రీ కరుణానిధి 1960 లో పార్టీ కోశాధికారిగా ఎన్నికైనారని అప్పటినుంచీ ఆ పదవిలో వున్నారని ఆయన చెప్పారు.

పార్టీ సర్వసభ్య మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యులకు 15 రోజుల నోటీసు ఇవ్వవలసి వున్నందున, ప్రధాన కార్యదర్శి ఎన్నికను ఆగస్టుకు వాయిదా వేయాలని తాము సూచించామని ఆయన తెలిపారు.

పోటీకి సంబంధించి తాము ఇప్పుడు ముఖ్యమంత్రిని కలుసుకోనదలచలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని కలుసుకొని ఆయన మద్దతు కోరాలని తాను మొదట అనుకున్నామని, కాని పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన మొన్న ప్రకటించినందున ఇప్పుడు ఆయనను కలుసుకోవడం అభిలషితమని శ్రీ నెడుంజెళియన్ పేర్కొన్నారు.

కరుణానిధి విజ్ఞప్తి

ముఖ్యమంత్రి పదవికి ఎన్నిక సమయంలో వలె తిరిగి 'విద్వేషానికి కారణం కావలదని శ్రీ కరుణానిధి శ్రీ నెడుంజెళియన్‌కు విజ్ఞప్తి చేశారు.

శ్రీ అన్నాదురై తర్వాత తాము ముఖ్యమంత్రి కావాలని పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకులు కోరుకున్నట్లు తాము అప్పట్లో శ్రీ నెడుంజెళియన్‌కు చెప్పామని పార్టీ సమావేశంలో తమ పేరు ప్రతిపాదించినందిగా తాము కోరామని కాని ఆయన నిరాకరించారని శ్రీ కరుణానిధి ఒక ప్రకటనలో విచారించారు. మంత్రివర్గంలో చేరాలనిగాని, లేదా పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరించవలసిందని కూడా తాము విజ్ఞప్తి చేశామని కాని శ్రీ నెడుంజెళియన్ అందుకు కూడా అంగీకరించలేదని ఆయన వివరించారు.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా తమను ఎన్నుకున్నట్లయితే ఆ ముఖ్యమంత్రిగా పని చేస్తామని శ్రీ నెడుంజెళియన్ చెప్పినట్లు, పదవికి వెంచిన తాను సభ్యులకు రెండు రోజుల క్రిందట తమతో చెప్పారని, మంత్రిగా వుంటున్న వ్యక్తి ప్రధాన కార్యదర్శిగా సమర్థంగా పని చేయలేడని శ్రీ నెడుంజెళియన్ ఇటీవల చెప్పి వుండడం దుస్సాహసమని తమకాశ్చర్యం కలిగించిందని శ్రీ కరుణానిధి పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని నియమించాలనిఉద్దేశం తమకులేదని, కాని మంత్రిగా శ్రీ నెడుంజెళియన్‌ను సంతోషంగా తీసుకొనగలమని తాము పదవికి తాను కావాలని కోరుతున్నారని ఆయన చెప్పారని శ్రీ కరుణానిధి వివరించారు.

అటుపైన తాము పార్టీలోని ఇతర నాయకులను సంప్రతించి తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటించామని శ్రీ కరుణానిధి తెలిపారు. వారు పార్టీ కోశాధికారి పదవికి శ్రీ ఎం. జి. రామచంద్రన్ (ఎం. జి. ఆర్. ఎ.)ను ఎన్నికచేశారన్నారు.

ఇప్పటికి కొంతకాలంగా తాము పార్టీకి ప్రధానమైన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తమతో శ్రీ అన్నాదురై జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలు చూసినవారికి, శ్రీ నెడుంజెళియన్‌కు ఈ విషయం బాగా తెలుసునని ఆయన పునరుద్ఘాటించారు.

రామస్వామి నాయకర్ ప్రకటన

డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి పదవికి ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని తాము కోరుతున్నామని ద్రవిడ కజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ నిన్న ప్రకటించారు. పోటీ జరిగితే పార్టీ బలహీనపడుతుందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల ఆయన అనుకూలత వ్యక్తం చేశారు. ప్రధానిగా, కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రెండు పాత్రలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఆర్థిక తీర్మానం: మొరార్జీ జవాబు

(1 వ పేజీ తరువాయి)

చిత్తవంతం చేయాలా లేక అభిప్రాయాలు ప్రకటించడానికిగాను కాంగ్రెసును దెబ్బతీసే పనిచేయాలా అన్నదొక్కటే తమకు గీటురాయి అని ఆయన స్పష్టం స్పష్టం చేశారు. తాము మొదట దేశం కోసం, తర్వాత కాంగ్రెసు కోసం సర్వస్వం వదలుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు.

తీర్మానాన్ని గురించి ప్రస్తావిస్తూ, 'ఎట్టి షరతులు లేకుండా' దానిని తాము బలపర్చామని ఆయన తెలిపారు. కాని షరతులతో ఆమోదించుటకు కొంతమంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గంలోను, ఎ.ఐ.సి.సి. లోను ఒక తీర్మానంఏకగ్రీవంగా ఆమోదించబడనప్పుడు, నిరంతరం దాని సంధాళోనే ఆలోచించి దాని అమలుకు అవసరమైన చర్యలు గైకొనాలని అర్థమని ఆయన చెప్పారు. సామాజిక అదుపు, జాతీయీకరణ ఒక లక్ష్యానికి మార్గాలని, దేశంలో అందుబాటులో వున్న బ్యాంకుల పరపతి మన సాంఘిక దృక్పథాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా చూడడమే ఆ లక్ష్యమని ఆయన వివరించారు.

బ్యాంకులను రక్షణం జాతీయం చేయాలన్న వారు కూడా తీర్మానాన్ని ఆమోదించడం తమకు సంతోషం కలిగిస్తున్నదని శ్రీ దేశాయ్ చెప్పారు.

ప్రాంతీయ అసమానత్వాల తొలగింపును గురించి ప్రస్తావిస్తూ, అసమానత్వాల ఉనికిని, తొలగింపు అవశ్యకతను ఎవరూ కాదనలేదని, కాని 'మంత్రదండమేదీ లేదు' గనుక కోరినంత త్వరగా ఆ తొలగింపు సాధ్యంకాదని ఆయన పేర్కొన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బ్యాంకుల పెట్టుబడుల వినియోగం కూడా సక్రమమైన పథకం ప్రకారం జరగాలని ఆయన చెప్పారు. వేగంగా పోవాలనే వున్నదని, కాని కాళ్లు విరిగేంతవేగంగా పరుగెత్తాలన తమకు లేదని ఆయన అన్నారు.

తీర్మానంలో సూచించబడిన వివిధ చర్యలలోగలర్థికి సంబంధమైన లోతుపాతులను ప్రస్తావిస్తూ, అవసరమైన డబ్బును సమీకరించవలసిందేనని, కాని'కొందరుకోరినమేరకు' కాదని, ఆయన వివరించారు.

అందరూ తులనాత్మక దృష్టి అలవర్చుకుంటే, వివిధ ప్రాంతాల మధ్య సంపూర్ణతకు తావులేకపోతే, లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

తీర్మానం

దేశంలోని అయిదారు పెద్ద బ్యాంకులను జాతీయం చేయాలని, లేదా ఉత్పత్తికి దోహదించని ఖర్చుపైన, అమితంగా కనిపించే వినియోగంపైన పరిమితి, విధింపుపంటి చర్యలతోబాటు బ్యాంకులపై సామాజిక అదుపు పథకం సమీక్ష, జాతీయం చేయబడిన పెట్టుబడి సంస్థల పరపతి ప్రమాణాల మార్పు, వినిమయవస్తు పరిశ్రమలను సహకార, లఘు పరిశ్రమల రంగాలకు కేటాయింపు, నిర్బంధ ఋణమైన వాణిజ్య పద్ధతులు అనుసరించే వారిపై జుల్మానాల విధింపు జరగాలని ప్రధాని తమ పత్రంలో సూచించారు,

తీర్మానంలో ఇలా పేర్కొనబడింది.

కాంగ్రెస్ సాధించ తుదుత చేసిన సామ్యవాద లక్ష్యాన్ని దేశ ఆర్థిక వ్యవస్థ చేరుకోవడానికి ఇవ్వవలసిన ఆదేశం, ఆర్థిక,సాంఘిక విధానం గురించి కాంగ్రెస్‌లో ఎంతగానో చర్చ సాగుతూ వచ్చింది.

''మన పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ఆర్థిక వ్యవస్థపనిచేస్తున్నతీరును వెలుగుపరచడానికి, అదే సమయంలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమం నంపద, ఆర్థిక శక్తి కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కావడానికి దారితీయకుండా చూడడానికి అనుసరించదగిన విధానాలు, గైకొనదగిన చర్యలను ఈ తీర్మానంలో జత పర్చబడిన ప్రధాని పత్రం స్థూలంగా నిరేస్తున్నది.

''ఆదే కాలంలో, చాలీచాలని జీవితం సాగిస్తున్న కోట్లాది ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపర్చడానికి ఉపకరించే సాంఘిక శక్తులను ముందుకు కదిలించడం కూడా అవసరం.''

వ్యవసాయ రంగంలో భారత-రష్యా సహకారం

—త్వరలో ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 13: భారత, సోవియట్ యూనియన్ దేశాలు వ్యవసాయ రంగంలో సహకరించడానికి త్వరలో ఒక ఒప్పందం మీద సంతకాలు చేస్తాయి.

ఈ ఒప్పందం ప్రత్తి, నూనె గింజలు, చక్కెర తయారీకి ఉపయోగపడే బీట్‌రూట్ పంటలకు వర్తిస్తుంది.

ఈ ఒప్పందం క్రింద గ్రామీణ పెంపకం రంగంలో కూడా సహకరించాలని ఉభయ దేశాలు తలపెట్టాయి.

కేంద్ర, ఆహార వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే ఇటీవల సోవియట్ యూనియన్ సందర్శించినప్పుడు వ్యవసాయ రంగంలో ఉభయదేశాలు సహకరించుకొనేందుకుగల అవకాశాలను గూర్చి సోవియట్ వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ గ్రిగోరీ పెట్రోవ్‌తో చర్చలు జరిపారు.

భారత దేశం దాదాపు రెండుకోట్ల ఎకరాల భూమిలో ప్రత్తి వండిస్తున్నప్పటికీ, జవుళి మిల్లుల అవసరాలను తీర్చుకొనలేక పోతున్నది. ప్రతి సంవత్సరం రు. 84 కోట్లు విలువచేసే విదేశ క్రయం వెచ్చించి ఆరు లక్షల బేళ్ల ప్రత్తి దిగుమతి చేసుకోవలసి వస్తోంది.

భారతదేశంలో ప్రత్తి ఉత్పత్తినిఅధికంచేసేందుకు సోవియెట్ యూనియన్‌నుంచి కొత్త రకం విత్తనాలను తెప్పించుకొనడం జరుగుతుంది.

—:o:—

మరొక అజ్ఞాత నాగ నాయకుని హత్య

కోహిమా, జూలై 13: ప్రముఖ అజ్ఞాత నాగ నాయకుడు ''అజ్ఞాత నాగ నానసభ అధ్యక్షుడు'' శ్రీ చురుల్ మెక్రిను గత గురువారంనాడు ఇక్కడకు 50 కిలోమీటర్ల దూరములో ఉన్న చిజామి అడవులో తుపాకీ కాల్పులకు గురి అయి మరణించి ఉండడం కనుగొనబడింది.

అజ్ఞాత నాగ నాయకులలో చైనా అనుకూల వర్గంవారు ఈయనను హత్య చేసి ఉండవచ్చునని పోలీసులు చెప్పారు. ఈ వర్గం వారివల్ల తనకు ప్రాణహాని సంభవించే ప్రమాదం కలదని ఆయనవద్ద దొరికిన పత్రాలు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ తీవ్రవాదులైన అజ్ఞాత నాగా వారినుంచి తన కుటుంబాన్ని, నాగ ప్రజలను రక్షించవలసిందిగా అజ్ఞాతనాగనాయకుడు కుగాలో సుఖాయ్‌ని కోరుతూ మెక్రిను వ్రాసిన ఒక లేఖకూడా దొరికింది.

గత నెల రోజులుగా హత్యకు గురి అయిన అజ్ఞాత నాగ నాయకులలో ఈయన మూడవవ్యక్తి. ఇంతకుముందు వోగా, విస్వేయా సమీపంలో ఇద్దరు అజ్ఞాత నాగులు హత్య చేయబడ్డారు.

—:o:—

రాజభరణాల రద్దు సమస్య త్వరలోనే పరిష్కారం: మొరార్జీ ప్రకటన

బెంగుళూరు, జూలై 13: మాజీ సంస్థానాధీశుల రాజభరణాల సమస్యను పరిష్కరించడానికి ఎంతో కాలం పట్టబోదని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ఎ.ఐ.సి.సి. సమావేశంలో తెలియజేశారు.

ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు శ్రీ దేశాయ్ జవాబిస్తూ, తాను చర్చలు జరుపవలసిన ఒక రిద్దరు వ్యక్తులకు అస్వస్థతగా ఉన్నదని, వీలయినంత త్వరలో వారితో చర్చలు పునః ప్రారంభించగలమని చెప్పారు.

35 మందిగల నేపాల్ విమానం గల్లంతు

భాట్మండు, జూలై 13: 35 మంది, ప్రయాణికులతో భాట్మండు నుంచి సిమ్లాకు వెడుతున్న రాయల్ నేపాల్ చైనా విమానసంస్థకు చెందిన డకోటా విమానం జాడ నిన్న ఉదయం నుంచి తెలియకుండాపోయింది. దీనికొసం జరిగిన గాలింపువల్ల నిన్నరాత్రివరకు ఫలితం ఏమీ కనిపించలేదు. తిరిగి యీ గాలింపు నేటి ఉదయం 5 గంటలకు ప్రారంభం అవుతుంది.

భారత రాయబార కార్యాలయానికి చెందిన ఒక ఇంజనీర్ శ్రీ నంది, ఒకరీర్ శ్రీ ఎస్. కె. రాయ్, యీ కార్యాలయంలోని ఇద్దరు గుమాస్తాలు కుటుంబాలు యీ విమానంలో భారతదేశం వెడుతున్నారు. ప్రయాణికులలో చీనీయం 15 మంది భారతీయులన్నారు.

ఈ విమానం దేనినంఢనా ఢీకొనడంగాని, బలవంతంగా దిగిపోవడంగాని, జరిగిందేమో తెలియదు కాని బహుశా యిది పర్వతాలకు గ్రుద్దుకొనిపోయి ఉండవచ్చునని సాంకేతిక నిపుణుల ఆందోళన చెందుతున్నారని నేపాల్ మ్యూనిసిపల్ మంత్రి శ్రీ రుద్ర ప్రసాద్‌గిరి చెప్పారు.

ఈ విమానం నిన్న ఉదయం 7 గంటలకు త్రిభువన్ విమానాశ్రయంనుంచి బయలుదేరింది. కాని బయలుదేరిన 8 నిమిషాల తర్వాత కంట్రోల్ టవర్‌తో యీ విమానానికి సంబంధాలు తెగిపోయాయి. ప్రయాణికులలో చాలామంది దక్షిణభారతదేశయాత్రికులని తెలుస్తోంది.

—:o:—

'ప్రతి పక్షాలకు సవాలు'

సంజీవరెడ్డి అభ్యర్థిత్వంపై పి. ఎస్. పి. వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 13: రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు పార్టీ శ్రీ సంజీవరెడ్డిని తన అభ్యర్థిగా నిర్ణయించడం ప్రతిపక్షాలకు సవాలు వంటిదని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సంఘం నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

రాష్ట్రపతి ఎన్నిక విషయంలో పార్టీ వైఖరి గురించి చర్చించేందుకు ఈ స్థాయి సంఘం ఇక్కడ సమావేశం జరుపుతున్నది.

ప్రతిపక్షాల తరఫున ఒకే అభ్యర్థిని నిర్ణయించడానికి ఇతర పార్టీలతో సంప్రతించాలని ఈ సమావేశం నిర్ణయించింది.

కాంగ్రెసువారు 'ఏకపక్షమైన నిర్ణయం'' అని దేశంనిండా తన నిర్ణయాన్ని రుద్దడానికి కాంగ్రెసు నిశ్చయించుకున్నట్లు విడితమవుతున్నదని పి. ఎస్. పి. సమావేశం పేర్కొన్నది.

పాక్ విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ నూర్ ఖాన్ పెకింగ్‌కు

చైనా ప్రధాని చౌ-ఎన్ లై ప్రభృతుల స్వాగతం

పెకింగ్, జూలై 13:

చైనాలో ఏడురోజులపాటు పూర్వర్థ పర్యటన జరిపేందుకు పాకిస్తాన ప్రభుత్వ బృందం నాయకుడుగా ఎయిర్ మార్షల్ నూర్‌ఖాన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఉభయ దేశాల మధ్య సంప్రదింపులను కొనసాగించడం ఈ పర్యటన లక్ష్యమని పాకిస్తానీ అధికారులన్నారు. ఆసియన్ పసిఫిక్ భద్రతా వ్యవస్థకు మాస్కో చేసిన ప్రతిపాదనలో పాకిస్తాన్ చేరేట్టు ఒప్పించడానికి సోవియెట్ యూనియన్ కృషి చేస్తున్న సమయంలో ఈ పర్యటన జరుగుతున్నది.

అంతే చైనా—పాకిస్తాన్‌ల మధ్య సోహార్ద సంబంధాలను గురించి ఈ పర్యటన సందర్భంగా నొక్కి చెప్పడం జరుగగలదని భావించబడుతున్నది.

చైనా ప్రధాని చౌఎన్‌లై నేడు పాకిస్తాన్ బృందానికి అధికారపూర్వకమైన ఆతిథ్యం ఇస్తారు. పత్రికా విలేకరులనుకూడా ఈ సమావేశానికి ఆహ్వానిస్తారు.

ఈ ప్రతినిధివర్గానికి విమానాశ్రయంవద్ద ప్రధాని చౌఎన్‌లై, ఆర్థిక వ్యవహారాల నిర్వహించే ఉపప్రధాని లిసిన్‌నోన్, సాయుధ దళాల ప్రధానాధికారి హోంగ్‌యుంగ్‌షెంగ్, ఇతర అధికారులు స్వాగతం చెప్పారని యుగోస్లావియా వార్తాసంస్థ టాంజుగ్ తెలిపింది.

ఉన్నత స్థాయిలో ఈ బృందానికి స్వాగతం చెప్పడం పాకిస్తాన్‌తో మైత్రి సంబంధాలను కొనసాగించడానికి చైనా సంసిద్ధతను సూచిస్తున్నదని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

ఈ పర్యటన సందర్భంలో చర్చించే అంశాల వివరాలేవీ ప్రకటించబడలేదని తెలిపింది.

ఎయిర్‌మార్షల్ నూర్‌ఖాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌నుంచి చైనీస్ నాయకుడు మావోసేటుంగ్‌కు వ్యక్తిగత సందేశాన్ని తీసుకుని వచ్చినట్లు తెలుస్తున్నది.

పశ్చిమాసియాపై రష్యా - అమెరికా చర్చలు

పారిస్, జూలై 13: పశ్చిమాసియా సమస్యపై సోవియెట్ నాయకులతో సంప్రదింపులు జరపడానికి అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ జోసెఫ్ జె. సిస్కో నిన్న ఇక్కడనుంచి మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మారిస్ షూమన్‌తో ఆయన ఆరబ్, ఇజ్రేలీ పరిస్థితిని గూర్చి మొత్తం చర్చించారు. అంతకు మునుపు లండన్‌లో బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచనలు జరిపారు.

భాయిదాజ్ చెల్లింపుపై బ్రాడ్ పిక్చర్

సమంచ ప్రఖ్యాత 'నేమ్ ఫర్-70' 3బ్యాండ్ ఆల్ వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ గ్యారంటీతో నెలకు రు.10వంతున చెల్లింపువద్ధతిపై పొందండి. ప్రతి గ్రామమునకుపట్టణానికి పంపబడును.

TELE CENTRE (10)
P.-B. 1484, Delhi-6.

జామా రబ్
శక్తివంతమైనది + ధర తక్కువైనది



అతలచే ఉపమో గించ బడినది
జామా-ఆయిల్-రబ్-ఇన్ హేంక్ తలనొప్పి జలుబు వాత నొప్పులకు
అమృతం రు. బాస్ 518, పద్మనుజ్ రు. బాస్ 16460, బొంబాయి-18

పిల్లల చదువులు మనకో సమస్య కారాదు! నేడే
శ్రీగిరిజాగైడ్ తీసికోండి!
"శ్రీగిరిజాగైడ్"న 3,4,5 తరగతులకు బుక్కిలి ఉపయుక్తములు!

మృత్యుముఖంలో చిక్కుకుని బ్రతికి బయటపడ్డ యువతి

మధురై, జూలై 13: ఇక్కడకుపదుమైళ్ల దూరంలోని తిరుపురంకుండ్రం కొండలలో దుర్గమమైనచోట మృత్యుముఖంలో చిక్కుపడిన 19 సంవత్సరాల వయస్సుగల ఒక యువతిని మధురై అగ్నిమాపకం దళం వారు రక్షించారు. అంతకు మునుపు రాత్రల్లా ఆమె అక్కడే గడపవలసి వచ్చింది.

అది ఆత్మహత్యలకు పేరుమోసిన కొండ. 900 అడుగుల ఎత్తుగల ఈ కొండకు లోతట్టు మలుపులు ఉన్నాయి. 700 అడుగుల ఎత్తున 30 అడుగుల పొడవున ముందుకు వొచ్చుకుని వచ్చిన కొండభాగంపై ఆ యువతి చిక్కుపడింది. ఆ ప్రదేశంలో చిక్కుపడిన వారిని రక్షించడం ఇదే ప్రథమమని అగ్నిమాపక దళం అధికారి శ్రీ రెడ్డొక్కాన్ తెలియజేశారు. ఇదివరలో పలువురు అక్కడ ఆత్మహత్య చేసుకున్నారు. వారి ఎముకలు ఇప్పటికీ కనిపిస్తాయి.

ఈ యువతి పేరు మనోన్మణి ఈమె ప్రభుత్వ ఎర్స్కిన్ ఆసుపత్రిలో నర్సింగ్ విద్యార్థిని. కొండ పైభాగాన నడుస్తుండగా కాలు జారి ఏటవాలుగా ఉన్న కొండపైనుంచి క్రిందపడినట్లు ఆమె ఆ తరువాత ఆస్పత్రిలో చెప్పింది.

కాశీ విశ్వనాథ ఆలయం దాపలాదాలు లిద్దరు మొన్న సాయంత్రం 6 గంటలకు ఆ యువతిని, కొండకుందుకు వొచ్చుకువచ్చిన ప్రమాదభరితమైన ప్రాంతంలో చూచారు. ఆమె ఒక వస్త్రాన్ని పూపుతూ, బిగ్గరగా కేకలుపెడుతూ తన ఉనికిని వారి దృష్టికి తెస్తోంది.

కృష్ణంలో ఈ వార్త దావానంలా వ్యాపించింది. మధురైనుంచి అగ్నిమాపకదళంవారు వచ్చారు. వందలాదిగా జనం గుమిగూడారు. టార్చిలైట్లుమేసి, కేకలుపెట్టి, చప్పట్లు కొట్టి జనం ఆమెకు తమ సానుభూతిని తెల్పారు. ఇద్దరు ముస్లిం స్త్రీలు సమీపంలోని మసీదులో వెళ్లి ఆమెకోసం ప్రార్థనలు జరిపారు.

ఆలయం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీసుబ్బుసుందరంతోపాటు అగ్నిమాపక దళానికి చెందిన కొంతమంది సిబ్బంది, తదితరులు 800 అడుగుల ఎత్తువరకు కొండ ఎక్కారు కాని చీకటి మాటంగా ఆమె ఎక్కడ ఉన్నదీ తెలుసుకొనలేకపోయారు. కొండ ముందుకు వొచ్చుకు వచ్చిన ప్రాంతానికి కొంతమైనంది వారు ఒక బక్కెట్లో అరటిపండ్లు, ఒక చెద్దులే, ఒక కాగితం ఉంచి, త్రాడుకట్టి క్రిందకు దింపారు. కొంతసేపు తటాలుమని, ఆ బక్కెట్ ఆమె అందుబాటులోకి వచ్చేట్టు చేయగలిగారు. ఆమె అరటిపండ్లు తీసుకున్నదిగాని, చీకటి మాటంగా కాగితాన్ని, చెద్దులను గుర్తించలేదు. ప్రమాదంలో చిక్కుపడిన యువతి తమకు దగ్గరలోనే ఉన్నదన్న ఆనందంతో కర్మచులు రాత్రల్లా అక్కడే కాలక్షేపం చేశారు. తాము దగ్గరలోనే ఉన్నామని ఆమెకు ధైర్యం చెప్పేందుకు వారు మధ్యమధ్య కేకలు పెడుతూ వచ్చారు.

తాను రాత్రల్లా నిద్రపోలేదని, కొండపైనుంచి, క్రిందనుంచి జనం పెడుతున్న కేకలు తనకు ధైర్యం పోతాయనీ మనోన్మణి ఆ తరువాత పోలీసులకు తెల్పింది.

ఇంతలో తెల్లవారింది: కాని తాము నిల్చున్న చోటనుంచి రక్షకులకు ఆ యువతి కనిపించలేదు. మళ్లీ బక్కెట్లో ఫలహారం ఉంచి క్రిందకు దింపారు. 45 నిమిషాలపాటు వేచి ఉండి బక్కెట్ పైకి లాగారు. బక్కెట్‌లో ఉంచిన ఫలహారాన్ని ఆ యువతి తీసుకున్నట్లు తెలుసుకుని వారు సంతృప్తి చెందారు. తనకు సహాయం చేసేందుకు నిచ్చెన ఎక్కడ క్రిందకు దింపాలో తెలపవలసిందని అడుగుతూ, ఆమెకు మళ్లీ బక్కెట్‌లో ఒక చీటీపెట్టి పంపారు. దానికి ఆమె జవాబు పంపింది. మనోన్మణి ఎడమ చెయ్యి మాత్రం విరిగింది గాని ఇతర గాయాలేవీ లేవు.

అగ్నిమాపక దళం అసిస్టెంట్ డివిజనల్ అధికారి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఒక చిన్న నిచ్చెన క్రిందకు దింపబడింది. ఆ నిచ్చెన ఆమెకు అందుబాటులోకి రాలేదు. ఆ తరువాత రక కులు తాము వస్తున్నట్లు ఒక చీటీకట్టి, ఒక పెద్ద నిచ్చెన క్రిందకు దించారు.

మనోన్మణి ఆ నిచ్చెనను పట్టుకొనడం చూచి క్రింద ఉన్న జనం హర్షధ్వానాలు చేశారు. ఎడమ చెయ్యి నలిగినప్పటికీ ఆమె తనంతట తాను ఆ నిచ్చెనను గట్టిగా కట్టుకోగలిగింది. రక కులు నిచ్చెనను నెమ్మదిగా పైకి లాగుతున్నప్పుడు రాళ్లను ఢీకొనకుండా ఆమె అతి నేర్పుగా తప్పించుకోగలిగింది. సురక్షితంగా పైకిచేరిన తరువాత ఆమె మూర్ఛపోయింది.

మనోన్మణిని అంబులెన్సులో ఆస్పత్రికి చేరుస్తున్నప్పుడు జనం పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

సంజీవరెడ్డితో వి. వి. గిరి పోటీ

(1 వ పేజీ తరువాయి)

చారు.

బోర్డు నిర్ణయం ఏకగ్రీవమా ? అని ప్రశ్నించగా, ''బోర్డు తీసుకున్న నిర్ణయం ఇది'' అని మాత్రమే తాను చెప్పగలనన్నారు.

ఇప్పుడు శ్రీ రెడ్డి అభ్యర్థిత్వానికి శ్రీమతి గాంధి సమ్మతించారా ? అని ప్రశ్నించగా, శ్రీ నిజలింగప్ప బదులు చెబుతూ ఆమె వ్యతిరేకత వ్యక్తిగతమైనది కాదన్నారు. పరిస్థితులు ఇంకా మెరుగుగా ఉండవచ్చునన్నది ఆమె అభిప్రాయమన్నారు.

మరొక వ్యక్తి ఉండాలని ఆమె సూచించారా ? లేక మరొక పద్ధతిలో శ్రీ రెడ్డి పేరునే బలపరుచేయవచ్చునని ఆమె అభిప్రాయపడ్డారా ?అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

శ్రీ నిజలింగప్ప సమాధానమిస్తూ, శ్రీ రెడ్డికి వ్యతిరేకంగా శ్రీమతి గాంధి ఏమీ చెప్పలేదని, శ్రీ రెడ్డిని ఎన్నుకొనవలసి వచ్చినా, లేకపోతే పద్ధతి అవలంబించి ఉండవలసింది అని ఆమె అభిప్రాయపడ్డారని అన్నారు.

శ్రీ రెడ్డిని రాష్ట్రపతిగా గెలిపించే విషయంలో శ్రీమతి గాంధి సహకరిస్తారని మీరు విశ్వసిస్తున్నారా ? అని ఒక విలేఖరి ప్రశ్నించగా

శ్రీ నిజలింగప్ప తన నిగ్రహం కోల్పోయారు. జీవితమంతా కాంగ్రెస్‌కే ధారపోసి, తన తాతగారి కాలంనుంచి కాంగ్రెసుతో సంబంధం ఉన్న కుటుంబానికి చెందిన వ